**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్: పి.వెంకటేశ్వర్లు

# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 06-07-2025 | సంపుటి: 11 | సంచిక: 158 | పేజీలు: 8 | వెల: రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో కీలక ఆమోదాలు



అమరావతి జులై, 5: ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం లభించింది. ఈ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ విజయానంద్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని పరిధిలోని అమరావతి మండలంలో 4, తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో అదనంగా 20,494 ఎకరాల మేర భూ సమీకరణకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది.ఇ-తీటజీ-1.తీజూణరాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్ పీ పిలిచేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలోని ఫైనాన్స్, స్పోర్ట్ సిటీల్లో దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకూ ఆమోదం లభించింది. అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదనకు సైతం అథారిటీ ఆమోదం తెలిపింది.మందడం, తుళ్లూరు, లింగాయపాలెంలో 2.5ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్(ఖీఙ) ప్రాతిపదికన ఆమోదం ఇచ్చారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు ఇసుక డ్రెడ్జింగ్ కోసం సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. అలాగే ప్రకాశం బ్యారేజ్ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుక తవ్వకునేందుకు సైతం అనుమతి ఇచ్చారు. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేశారు.ఇక, భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం లభించింది. సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ సహా 16 సంస్థలకు 65 ఎకరాల మేర భూ కేటాయింపులకు ఆమోదం ఇచ్చారు. రాజధానిలోని ఈ-15 రహదారిపై 6 లేన్ల ఆర్వోబీ నిర్మాణానికీ సీఆర్డీఏ అథారిటీ ఆమోదం ఇచ్చింది. పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

## మోదీ ఎమోషనల్ స్పీచ్..

### ఈ కుర్చీ ప్రత్యేకత ఇదే!



న్యూఢిల్లీ: ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎమోషనల్ అయ్యారు. అక్కడి పార్లమెంట్‌కు హాజరైన మోదీ.. ఇరు దేశాల మధ్య అనుబంధం గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. ట్రినిడాడ్ అండ్ టొబాగోతో భారత్‌కు ఉన్న అనుబంధం, చారిత్రాత్మక సంబంధాల గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రసంగం మధ్యలో స్పీకర్ చెయిర్ గురించి ప్రస్తావించారు మోదీ. దీన్ని చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దని.. ఇది భారత్-ట్రినిడాడ్ అండ్ టొబాగో మధ్య ఉన్న స్నేహం, నమ్మకం, దృఢమైన ప్రజాస్వామ్య బంధానికి నిదర్శనమని తెలిపారు. ప్రధాని ప్రస్తావనతో అసలు ఈ కుర్చీకి ఉన్న చరిత్ర ఏంటో కనుక్కునేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. మరి.. చెయిర్ హిస్టరీ ఏంటో ఇప్పుడు చూద్దాం..ఏళ్ల పాటు బ్రిటీష్ పాలనలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 1962లో విముక్తి లభించింది. దీంతో ఈ దేశానికి 1968లో ఓ ప్రత్యేక బహుమతిని పంపించింది భారత ప్రభుత్వం. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ.. పార్లమెంట్‌లో స్పీకర్ కూర్చునేందుకు ఓ ప్రత్యేక కుర్చీని తయారు చేయించి ట్రినిడాడ్ అండ్ టొబాగోకు గిఫ్ట్‌గా పంపించారు. ఫిబ్రవరి 8వ తేదీ, 1968న భారత హైకమిషనర్ మునీలాల్ ఈ కుర్చీని అక్కడి ప్రభుత్వానికి అందజేశారు. ఇరు దేశాల మధ్య బంధం మరింత బలపడేందుకు ఇది దోహదపడింది. అలాంటి కుర్చీని, ట్రినిడాడ్‌తో భారత్‌కు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ తాజాగా ఎమోషనల్ అయ్యారు

## ఆయనే నా తొలి రాజకీయ గురువు.. సినీనటుడు సుమన్..



అనంతపురం జులై 5: అనంతపురంలో జరిగిన జగన్నాథ రథయాత్రలో ప్రముఖ సినీనటుడు సుమన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ రాజకీయాలపై ఆయన ఆసక్తికర కామెంట్స్ చేశారు. వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ ఇంటికి వెళ్లిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. ఏపీ రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై పొగడ్తల వర్షం కురిపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అనుభవం, పరిపాలనా దక్షత, విజన్ ఉన్న చంద్రబాబు వంటి నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం ప్రజల అదృష్టమని అన్నారు. అలాగే తన పొలిటికల్ రీ-ఎంట్రీపైనా క్లారిటీ ఇచ్చారు సుమన్.

**ఆయనే నా తొలి రాజకీయ గురువు: సుమన్..**

తన తొలి రాజకీయ గురువు చంద్రబాబే అని.. ఆయన్ని చూసే సభల్లో ఎలా మాట్లాడాలో నేర్చుకున్నానని ఈ సందర్భంగా నటుడు సుమన్ గుర్తుచేసుకున్నారు. విజన్ ఉన్న ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి త్వరితగతిన పూర్తయి అభివృద్ధి దిశగా పయనించాలని ఆకాంక్షించారు. తొలిసారి వాజ్ పేయి, చంద్రబాబు హయాంలో రాజకీయాల్లో అడుగుపెట్టానని.. ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆహ్వానిస్తే మళ్లీ రాజకీయాల్లోకి రావాలని ఆసక్తిగా ఉందని వ్యాఖ్యానించారు. అయితే, ఈ విషయమై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని అన్నారు. 47 ఏళ్ల నటనానుభవం ఉన్న సినీ నటుడు సుమన్ 1978లో నీచల్ కులమ్(తమిళ)తో తెరగేంట్రం చేశారు. ఇద్దరు కిలాడీలు చిత్రంతో తొలిసారి తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన సుమన్.. 90వ దశకంలో తిరుగులేని హీరోగా గుర్తింపు సంపాదించారు. అనంతరం క్యారెక్టర్, విలన్ రోల్స్ లో ప్రేక్షకులను అలరిస్తున్నారు.

## చిన్నారుల ఆవేదన విని చలించిపోయిన మంత్రి లోకేష్.. బడిబాట పట్టేందుకు సాయం..



అమరావతి జులై 5: చదువంటేనే అమ్మో అని భయపడిపోతుంటారు విద్యార్థులు. అలాంటిది మాకు చదువు చెప్పించండి సారూ! అంటూ నెల్లూరులో భిక్షాటన చేసే ఇద్దరు బాలురు అధికారులను బతిమాలిన సంఘటన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకష్ దృష్టికి వెళ్లింది. దీనిపై ఆయన వెంటనే ఎక్స్ వేదికగా ఇలా స్పందించారు.'నెల్లూరు వీఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం' అని పోస్ట్ చేశారు.

**చికిత్సకు రూ.9 లక్షలు ఇస్తాం: మంత్రి లోకేష్** అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వెంకటరామ శ్రీకాంత్ అనే వ్యక్తికీ ఆపదలో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు మంత్రి లోకేష్. రోజు కూలీ చేసుకుంటూ బతికే శ్రీకాంత్ తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టడంతో వాళ్ల కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చికిత్సకు రూ.9 లక్షల వరకూ ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో.. చివరి ప్రయత్నంగా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాంత్‌తో పాటు, ఆయన తండ్రి కూడా అనారోగ్యంగా ఉన్నారని.. దయచేసి ఆదుకోవాలని ఎక్స్ వేదికగా ఓ యూజర్ చేసిన అభ్యర్థనకు చలించిపోయిన మంత్రి లోకేష్ స్పందించారు. వీలైనంత త్వరగా సాయం అందిస్తామని తెలిపారు.


## దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు..

**శాఖలవారీగా వృద్ధికి అవకాశమున్న అంశాలతో జిల్లా, నియోజకవర్గ ప్రణాళికలు**
**వనరులు, బలాలు, సవాళ్ల ఆధారంగా రూపకల్పన**
**2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి లక్ష్యం**
**పశు సంవర్థక, ఉద్యాన, ఎంఎస్ఎంఈ, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి**
**క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలపైనా చొరవ**
**జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్**



విజయవాడ,జూలై5: ఎన్టీఆర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులను గుర్తించేలా టీంలను ఏర్పాటు- చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షకులుగా ఉన్న వారిని గుర్తించి.. వారి సలహాలను తీసుకుంటామన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. అగ్రికల్చరల్, ఇండస్ట్రియల్, సర్వీస్ సెక్టార్లపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన చేయూతను ఇస్తామని ప్రకటించారు. ఏటా లక్ష్యాలను నిర్దేశించుకుని.. వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా తీర ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత నియోజకవర్గాలలో వ్యవసాయం, పరిశ్రమలు నెలకొల్పడంపై శ్రద్ధ పెడుతున్నామని అన్నారు. బ్యాంకుల నుంచి సబ్సిడీ రుణాలు ఇప్పించి.. వారు ఆర్థికంగా నిలబడేలా చేస్తామని తెలిపారు. రాష్ట్రంతో పాటు-, ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా అనుమతులను సరళతరం చేస్తామని మంత్రి అన్నారు. మైనింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి.. అవసరమైన అనుమతులు ఇస్తామని అన్నారు. పర్యాటక ప్రదేశాల సందర్శనకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని.. అందుకే జిల్లాలో ఆయా ప్రదేశాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి ప్రజలు తిలకించేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామన్నారు మంత్రి. కొండపల్లి బొమ్మల ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు- కళాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. అమరావతి నుంచి అనేక ప్రధాన ప్రాంతాలకు వెళ్లేలా ప్రధాన రహదారులు అనుసంధానం చేస్తామన్నారు. త్వరలోనే ఎక్స్ ప్రెస్ హైవే కూడా వస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్చలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకునిఅభివృద్ధి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా చర్చించామని.. తప్పకుండా త్వరలోనే ఫలితాలను అందరూ చూస్తారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటు లో ఉన్న వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా ఎన్‌టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాత), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్, జులై 5: ఆర్టీసీలో 151 మండల మహిళా సంఘాల గ్రూప్‌లకురూ.1.05 కోట్ల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క అందజేశారు. అనంతరం మహిళా రచయితలు, కవులు రాసిన మహాలక్ష్మి (మహిళా సాధికారత లో ప్రగతి చక్రాలు) పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మహిళా సమాఖ్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని.. ఇప్పటికే మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని వెల్లడించారు.అవకాశాలు ఉన్న ప్రతీ దగ్గర వ్యాపారం కోసం మహిళా సమాఖ్యలకు ఇస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరీమణులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గ్రౌండ్ లెవెల్లో తెలిసేలా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈనెల 10 నుంచి 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజలదన్నారు. కుటుంబ పెద్దలు ఆర్థికంగా ఎదిగేలా చేస్తే.. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.

# సంపాదకీయం

ఆదివారం 06-07-2025

## మూడుకి త్వరలోనే జెట్ ఇంజన్ లా ఆర్థిక వ్యవస్థ ఎస్ అండ్ పి

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా, ప్రతికూల పరిస్థితులు ఎదురైనా భారత్ మాత్రం జీడీపీలో దూసుకెళ్తోంది. అగ్రదేశాల జీడీపీ ఎలా ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని ప్రపంచ సంస్థలే చెబుతున్నాయి. ఇటీవలే జపాన్ ను అధిగమించి ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించింది. 2030 నాటికి జర్మనీని సైతం అధిగమించి మూడో అతిపెద్ద ఎకానమీ దేశంగా భారత్ నిలుస్తుందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 77వ ఫౌండేషన్ డే వేడుకల్లో ఆయన ప్రసంగించారు. గత 11 ఏళ్లలో మన దేశ జీడీపీ డబుల్ అయ్యిందని చెప్పారు. 2014లో దేశ జీడీపీ 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉంటే 2025లో అది 4.3ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. మోడీ చేపట్టిన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందన్నారు. పేదల అభ్యున్నతి కోసం మోడీ ఎన్నో పథకాలు తీసుకొచ్చినట్లు తెలిపారు.మోడీ స్కీమ్ లతో 27 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద 4 కోట్ల మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా 15.4 కోట్ల మందికి నల్లా కనెక్షన్ల ద్వారా తాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ స్కిమ్ తో 70కోట్ల మందికి రూ.5లక్షల బీమా అందిస్తున్నామన్నారు. ఇవన్నీ దేశాభివృద్ధికి మోడీ ప్రభుత్వ నిబద్ధతకు అద్దం పడుతున్నాయని చెప్పారు.అంతేకాకుండా విదేశీ పెట్టుబడులను సాధించడంలో భారత్ సక్సెస్ అయ్యిందని పూరీ అన్నారు. ఇది గత దశాబ్దంతో పోలిస్తే 143శాతం పెరిగిందన్నారు. వార్షిక ఆదాయపు పన్ను రిటర్న్‌లు 2013-14 ఆర్థిక సంవత్సరంలో 3.6 కోట్లుగా ఉంటే.. 2024-25 ఆర్థిక ఏడాదిలో 8.5 కోట్లకు పెరిగాయని తెలిపారు. భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని ఏఐ సాంకేతికతను వాడుకుంటూ చార్టెడ్ అకౌంటెంట్స్ ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలంటే ఇది చాలా అవసరమని హర్దీప్ సింగ్ పూరీ నొక్కి చెప్పారు. 2030 నాటికి భారత్ మరింత బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ఈ విషయాన్ని తెలిపింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగనుందని తెలిపింది. జపాన్‌ను వెనక్కి నెట్టి ఆసియాలో అదిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని హెఎస్‌బీసీ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ తన తాజా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ తన నివేదికలో తెలిపింది. ఇదిలా ఉంటే 2021, 2022లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి తర్వాత, భారత ఆర్థిక వ్యవస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో బలమైన వృద్ధిని చూపుతూనే ఉంది.హెఎస్‌బీసీ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అంచనా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.2 నుంచి 6,3 శాతం పెరగనుందని చెబుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతంగా ఉంది. ఈ లెక్కన ఆర్థిక వ్యవస్థ ఇలాగే వృద్ధిలో కొనసాగితే.. భారత్ రెండో స్థానంలోకి రావడం ఖాయంగా తెలుస్తోంది. దేశీయంగా డిమాండ్‌లో బలమైన వృద్ధి కనిపిస్తుండడం సానుకూల అంశమని ఎస్ అండ్ పీ చెబుతోంది.ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా అమెరికా అగ్ర స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉండగా, మూడో స్థానంలో జపాన్ ఉంది. అయితే ప్రస్తుతం భారత్‌లో కనిపిస్తున్న వృద్ధి ఇలాగే కొనసాగితే 2030 నాటికి భారతదేశ జీడీపీ జర్మనీని అధిగమిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక 2039 నాటికి భారత్‌లో 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్‌నెట్ లభించనుందని, 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి రాకవడంతో దేశంలో ఇ-కామర్స్ గణనీయంగా 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇ-కామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది.. ఈ ఏడాది వృద్ధికి... బలమైన దేశీయ గిరాకీ, తయారీ, సేవల రంగాల నుంచి మద్దతు లభిస్తుందని పేర్కొంది. చైనాలో ప్రభుత్వ మౌలిక సదుపాయాల పెట్టుబడులు, ప్రైవేట్ పెట్టుబడుల కొరతను పాక్షికంగా భర్తీ చేస్తున్నాయని వివరించింది. అయితే స్థిరాస్తి రంగంలోని సవాళ్ల వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థలో ఎదురు గాలులు వీస్తున్నాయని ఐరాస నివేదిక స్పష్టం చేసింది. భారత్‌లో మాత్రం ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు,బహుళజాతి కంపెనీల పెట్టుబడుల్లో గణనీయంగా వృద్ధి నమోదైందని గుర్తుచేసింది. ఆర్థిక కార్యకలాపాల తీరును తెలియజేసే..మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ మూడో త్రైమాసికంలో ఒక్క భారత్ మినహా ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలన్నింటిలో క్షీణించిందని వెల్లడించింది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల కంటే అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే పెట్టుబడులు బలంగా ఉన్నాయని పేర్కొంది. భారత్‌లో 2023లో పెట్టుబడుల సెంటిమెంట్.బలంగానే ఉందని తెలిపింది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు తమ సరఫరా గొలుసులను మారుస్తుండడంవల్ల అనేక దేశాలు భారత్‌ను ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా చూస్తున్నాయని ఐరాస నివేదిక విశదీకరించింది. ఇది భారత్‌కు కలిసొస్తోందని విశ్లేషించింది. 2023లో ప్రకృతి విపత్తులు దక్షిణాసియా ప్రాంతాన్ని ప్రభావితం చేశాయన్న ఐరాస నివేదిక జులై, ఆగస్టులో భారత్, నేపాల్., బంగ్లాదేశ్‌లో చాలాప్రాంతాలు అనావృష్టిని ఎదుర్కొన్నాయని తెలిపింది.

# నేషనల్ మెడికల్ కమిషన్‌లో ఇంటి దొంగలు..

న్యూఢిల్లీ, జూలై 5, దేశవ్యాప్తంగా అనేక మెడికల్ కాలేజీలను తనిఖీ చేయాల్సిన నేషనల్ మెడికల్ కమిషన్‌లో భారీ స్కాం బయటపడింది. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా దేశవ్యాప్తంగా 36 మంది వైద్యులు, పలు మెడికల్ కాలేజీలపై సీబీఐ కేసు నమోదు చేసింది. వీరిలో తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన పలువురు వైద్యులు సైతం ఉండటం విశేషం. అసలేంటి మెడికల్ స్కాం దీన్ని ఫ్రాడ్ చేశారు.? మెడికల్ కాలేజీలను అనునిత్యం తనిఖీ చేయాల్సిన అధికారుల ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యాలతో కుమ్మక్కయి వారికి ముందస్తు సమాచారం చేరవేస్తూ తనిఖీ జరిగిన సమయంలో ఎలాంటి అవకతవకలు లేవు అని నిరూపించేలా ముందస్తు సమాచారాన్ని లీక్ చేస్తున్నాయి. నేషనల్ మెడికల్ కమిషన్ లోని ఇన్స్పెక్షన్ సభ్యులుగా ఉన్న పలువురితో కలిసి కేంద్ర ప్రభుత్వ హెల్త్ అండ్ వెల్ఫేర్ శాఖలోని పలువురు అధికారులు కలిసి ఈ అక్రమాలకు పాల్పడ్డారు..సాధారణంగా మెడికల్ కాలేజీలో వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంటుంది. మెడికల్ కాలేజీలలో పరికరాలు, వసతులు మెడికల్ కాలేజీల అనుమతులు, రెన్యువల్ చేసుకునే విధానాలపై పటిష్టమైన నిబంధనలు కేంద్ర ప్రభుత్వం విధించింది. వీటి మొత్తాన్ని మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ వెల్ఫేర్ లో పనిచేసే పలువురు అధికారులు పరిస్థితి మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. వీరితోపాటు నేషనల్ మెడికల్ కమిషన్ లో పనిచేసే ఇన్స్పెక్షన్ బృందంలోని సభ్యులు మెడికల్ కాలేజీలకు వెళ్లే ముందే ఏ కాలేజీ కి వెళు తున్నామో వారికి ముందస్తు సమాచారం ఇచ్చి వారి నుండి పెద్ద మొత్తంలో ముడుపులు వసూలు చేస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా లక్షలు కోట్ల రూపాయలను ఈ తరహాలో అక్రమంగా సంపాదిస్తున్నారు.ఈ భాగోతం కేవలం ఒక రాష్ట్రానికి పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా అనేక మెట్రో నగరంలో ఉన్న మెడికల్ కాలేజీలలో ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో ఈ వ్యవహారం నడుస్తుంది. మెడికల్ కాలేజీలలో తనిఖీకి వెళ్లే ముందే ఆయా కళాశాలలకు ఎంఎంసీలోని కీలక సభ్యుల నుంచి సమాచారం వెళ్ళటంతో మెడికల్ కాలేజ్ యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకొని తనిఖీ సమయంలో వచ్చిన అధికారులకు లక్షల రూపాయలు అప్పజెబుతున్నారు. బెంగళూరు ఇండోర్లీ డిల్లీ ఉదయపూర్ ఏపీ తెలంగాణ ప్రాంతంలో ఉన్న మెడికల్ కాలేజీ ల యాజమాన్యాలను కాలేజీల డైరెక్టర్లను సిబిఐ నిందితుల జాబితాలో చేర్చింది.ముందస్తు సమాచారాన్ని ప్రైవేటు కాలేజ్ యాజమాన్యాలకు చేర్చినందుకు కేంద్ర ప్రభుత్వంలో పనిచేసే అధికారులకు హవాలా మార్గంలో చెల్లింపులు వెళుతున్నట్టు సిబిఐ దర్యాప్తులో బయటపడింది. చతిస్గడ్ లోని రావత్ పురా సర్కార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ చైర్మన్ రవిశంకర్ జి, అదే కాలేజీలో డైరెక్టర్ గా ఉన్న అతుల్ కుమార్ తివారి, రాజస్థాన్ గీతాంజలి యూనివర్సిటీ రిజిస్టర్ మయూర్, ముంబై టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ స్టడీస్ ఛాన్సలర్ డిపి సింగ్ , వైజాగ్ గాయత్రి మెడికల్ కాలేజ్ డైరెక్టర్ వెంకట్, ఫాదర్ కొలంబో మెడికల్ సైన్సెస్ వరంగల్ కాలేజ్ డైరెక్టర్ జోసెఫ్ పై కేస్ నమోదు చేశారు సిబిఐ అధికారులు. దీనితోపాటు నేషనల్ మెడికల్ కమిషన్ సభ్యులు డాక్టర్ మంజప్ప, డాక్టర్ చరిత, డాక్టర్ రజిని రెడ్డి, డాక్టర్ అశోక్ లను సిబిఐ నిందితులుగా చేర్చింది. ఇక మరోవైపు నేషనల్ హెల్త్ అథారిటీ జాయింట్ డైరెక్టర్‌తో పాటు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులు మొత్తం ఎనిమిది మంది ను సైతం సీబీఐ నిందితుల జాబితాలో చేర్చింది.ఈ విధంగా మొత్తం 36 మందిపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.ఇక దక్షిణ రాష్ట్రాలకు సంబంధించి హర్యానాకు చెందిన డాక్టర్ వీరేంద్ర కుమార్ కీలకపాత్ర పోషించారు. ఏపీ, తెలంగాణతో పాటు బెంగళూరులో ఉన్న మెడికల్ కాలేజీలలో కావాల్సిన అనుమతులు ఇక్కడ తనిఖీల సందర్భంలో ముందస్తు సమాచారాన్ని కదిరి అనంతపురంకు చెందిన డాక్టర్ హరీ ప్రసాద్ ద్వారా ఏపీ తెలంగాణ్ లో ఉన్న పలు ప్రైవేట్ మెడికల్ కాలేజ్ లకు ముందస్తు తనిఖీ సమాచారం చెప్పిన వీరేంద్ర కుమార్..వీటితో పాటు వైజాగ్ లోని గాయత్రి మెడికల్ కాలేజీ, వరంగల్ లో నీ ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజ్ లకు కావలసిన పనులు మొత్తం హరి ప్రసాద్ తో పాటు డాక్టర్ అంకం రామ్ బాబు, డాక్టర్ కృష్ణ కిషోర్ సరి చేసేవారు. ప్రైవేట్ కాలేజ్ యాజమాన్యాలు ఇచ్చే డబ్బు మొత్తాన్ని దక్షిణ రాష్ట్రాల నుండి డాక్టర్ హరిప్రసాద్ కలెక్ట్ చేసేవారు. డాక్టర్ హరిప్రసాద్ నుండి డాక్టర్ వీరేంద్ర కుమార్ కి హవాలా రూపంలో ఈ డబ్బు చేరేది. వరంగల్ కొలంబో కాలేజ్ కు చెందిన ఫాదర్ జోసెఫ్ 2 దఫాలుగా 66 లక్షల రూపాయలను చెల్లించాడు.కొద్దిరోజులు

కూర్చుని అనంతపురం జిల్లా కదిరిలో డాక్టర్ హరిప్రసాద్ ఇంటిపై సీబీఐ అధికారులు తనిఖీలు చేశారు. కీలక డాక్యుమెంట్ లతోపాటు పలు సామాగ్రిని సీబీఐ స్వాధీనం చేసుకుంది. అధికారులు తనిఖీలకు వచ్చిన సందర్భంలో టెంపరరీగా ఫ్యాకల్టీని అద్దెకు తీసుకొచ్చి, ఇక్కడ ఎలాంటి అక్రమాలు జరగడలేదని ఇన్స్పెక్షన్ రిపోర్టు రాయించుకునేవారు. రిపోర్టు రాసినందుకు సభ్యులకు లక్షల రూపాయల కొద్దీ ముడుపులు చెల్లించేవారు. ఇక హెడ్ ఆఫీస్ లోను పలువురు సభ్యుల తీరు ఆశ్చర్యానికి గురిచేసింది. ఇన్స్పెక్షన్ జరగబోయే కాలేజీ లకు సంబంధించి రిపోర్టులను ఫోటోలు తీసి మరి ఆ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు పంపించి డబ్బులు దండుకున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై అనేక చోట్ల సీబీఐ తనిఖీలు నిర్వహించింది. త్వరలోనే ఈ స్కాంలో అరెస్ట్ ల పర్వం కొనసాగనుంది

# మోడీ దిగ్రేట్....

## 25 దేశాల అవార్డులు..


న్యూఢిల్లీ, జూలై 5, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ట్రినిడాడ్-టొబాగో అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్-టొబాగో' లభించింది. ఈ గౌరవాన్ని ఆ దేశ అధ్యక్షురాలు క్రిస్టీన్ కంగలూ ఆయనకు ప్రదానం చేశారు. ఇది ఒక విదేశీ దేశం ప్రధానమంత్రి మోడీకి ఇచ్చిన 25వ అంతర్జాతీయ గౌరవం. గతంలో, రష్యా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్ సహా అనేక దేశాల నుండి ఆయన అత్యున్నత గౌరవాలను కూడా అందుకున్నారు. ఇప్పటి వరకు విదేశాల అత్యున్నత పురస్కారాలు



పొందిన ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు.ఈ గౌరవంతో, ప్రధానమంత్రి మోదీ రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్-టొబాగో చరిత్రలో ఈ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న తొలి విదేశీ నాయకుడిగా నిలిచారు. ఈ గౌరవాన్ని భారత్-ట్రినిడాడ్ మధ్య బలమైన ద్వైపాక్షిక సంబంధాలు, ప్రపంచ వేదికలలో భారతదేశం చురుకైన పాత్ర, ప్రధానమంత్రి మోదీ నాయకత్వానికి గుర్తింపుగా భావిస్తున్నారు.అత్యున్నత జాతీయ పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో'ను అందుకున్నందుకు మీకు, మీ ప్రభుత్వానికి, మీ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని' ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 140 కోట్ల మంది భారతీయుల తరపున ఈ గౌరవాన్ని నేను ఉమ్మడి గర్వంగా అంగీకరిస్తున్నాను. ఈ గౌరవం మొదటిసారిగా ఒక విదేశీ నాయకుడికి ఇవ్వడటం మన ప్రత్యేక సంబంధాల బలాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సంబంధం మన ఉమ్మడి చరిత్ర, సాంస్కృతిక వారసత్వంపై ఆధారపడి ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.180 సంవత్సరాల క్రితం భారతదేశం నుండి ఇక్కడికి వచ్చిన ప్రజలు మన స్నేహానికి పునాది వేశారని ప్రధాని మోదీ అన్నారు. వారి చేతులు ఖాళీగా ఉన్నప్పటికీ, వారి మనస్సులు భారతీయ నాగరికత, సంస్కృతి, వైవిధ్యంతో సమృద్ధిగా ఉన్నాయి. వారు నాటిన పరస్పర సామరస్యం, సద్భావన విత్తనాలు నేడు ట్రినిడాడ్ సాకారం అవుతున్నాయి. మన ఉమ్మడి సంప్రదాయం, సంస్కృతి, ఆచారాలను ఇప్పటికీ భారతీయ సమాజం పరిరక్షించడం చాలా గర్వకారణం అని ప్రధాని మోదీ కొనియాడారు.అధ్యక్షుడు కనగలును ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ, మీ పూర్వీకులు తమిళనాడుకు చెందినవారని, ఇది తిరువళ్ళువర్ జీ పుట్టిన ప్రదేశం అని అన్నారు. బలమైన దేశాలకు 6 విషయాలు ఉండాలని తిరువళ్ళువర్ జీ అన్నారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ధైర్యవంతులైన సైన్యం, దేశభక్తిగల పౌరులు, వనరులు, మంచి ప్రజా ప్రతినిధులు, బలమైన రక్షణ, ఎల్లప్పుడూ మనతో పాటు నిలిచే స్నేహపూర్వక దేశాలు. ట్రినిడాడ్-టొబాగో భారతదేశానికి చాలా స్నేహపూర్వక దేశం అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.ప్రధాని మోదీ, ట్రినిడాడ్ అధ్యక్షురాలు క్రిస్టీన్, ప్రధాని కమలాతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చలు జరిపారు. ట్రినిడాడ్ పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. 1999 తర్వాత భారత ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి.

# పొంగులేటీ ఒంటెద్దు పోకడలేనా

హైదరాబాద్ జూలై 5, తెలంగాణ కాంగ్రెస్ లో తెలిసి చేస్తారో.. తెలియక చేస్తారో కానీ చిన్న వివాదాలే పెద్ద వివాదాలుగా మారుతున్నాయి. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలు మీనాక్షి నటరాజన్‌ను విమర్శించారంటూ ఆరోపణలు వస్తున్నాయి. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రాష్ట్ర పర్యటన సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రె పత్రికలకు ప్రకటనలు ఇచ్చారు. అన్ని ప్రముఖ దినపత్రికలకు ప్రకటనలు ఇచ్చినప్పటికీ అందులో ఎక్కడా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ ఫోటో కనిపించలేదు. మరో మంత్రి వివేక తన సొంత వెలుగు పత్రికలో ఇచ్చిన ప్రకటనలో మాత్రం మీనాక్షి నటరాజన్ ఫోటో ఉంది. మంత్రి పొంగులేటి వర్సెస్ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అన్నట్లుగా రాజకీయాలు నడుస్తున్నాయని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సాక్షిగా మీనాక్షికి అవమానం జరిగిందని ఫిర్యాదులు చేస్తున్నారు. పొంగులేటి తీరుతో కాంగ్రెస్ లో అసంతృప్తి రేగుతున్నట్లుగా చెబుతున్నారు. ఇటీవలే మీనాక్షి, మంత్రి పొంగులేటికి క్లాస్ పీకినట్లు ప్రచారం జరుగుతోంది. పొంగులేటిని కట్టడి చేస్తుందన్న అక్కసుతోనే మీనాక్షి నటరాజన్ ను అవమానించారని కాంగ్రెస్ నేతల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జినే అవమానిస్తారా అంటూ మంత్రి పొంగులేటిపై సీనియర్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖర్గే దృష్టికి పంచాయతీని తీసుకెళ్లారని అంటున్నారు. మంత్రి పొగంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ప్రకటనలు పార్టీ తరపునే ఇచ్చారు. ప్రభుత్వం తరపున ఇచ్చినవి కావు. ప్రభుత్వంలో ఆమెకు ఎలాంటి పదవి లేదు కాబట్టి ఇవ్వలేదని సమర్థించుకోవడావికి కూడా లేదు. పార్టీ తరపున ప్రకటనలు ఇచ్చి.. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్‌ను మర్చిపోవడం అసాధారణం అని.. ఇది యాధృచ్ఛికంగా జరిగింది కాదని కాంగ్రెస్ వర్గాలు



నమ్ముతున్నాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఇతర కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ప్రభావాన్ని తగ్గించేందుకు కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారని ఈ క్రమంలోనే పొంగులేటిపై అసహనం వ్యక్తం చేశారని అంటున్నారు. అయితే పొంగులేటి వర్గీయులు మాత్రం ప్రకటన ఇవ్వడం వరకు పొంగులేటి చూసుకుంటారు కానీ.. అందులో ఎవరెవరి ఫోటోలు ఉండాలి.. డిజైన్ ఎలా ఉండాలన్నది మొత్తం కాంగ్రెస్ పార్టీ పబ్లిసిటీ సెల్ చూసుకుంటుందని.. పొంగులేటి స్పాన్సర్ చేసినంత మాత్రాన్.. అధి పొంగులేటి ఇచ్చినట్లుగా ఎందుకు అనుకుంటారని ప్రశ్నిస్తున్నారు. కేవలం మంత్రిని టార్గెట్ చేయడానికి కొన్ని వర్గాలు ఇలా ప్రచారం చేస్తున్నాయని అంటున్నారు. ఈ అంశాన్ని ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎలా తీసుకుంటారన్నది ఇప్పుడు కీలకంగా మారింది. అదే సమయంలో మీనాక్షి నటరాజన్ సింప్లిసిటీని కొంత మంది గుర్తు చేస్తున్నారు. ఫ్లెక్సీలు కట్టడం అన్నా, భారీగా పేపర్లలో ప్రకటనలు ఇచ్చి చూపించే విధేయత అన్నా ఆమెకు ఇష్టం ఉండదని.. ఆ విషయం తెలిసే.. ఇలా ప్రకటనలు ఇచ్చారని అంటున్నారు.

# రన్యారావు ఆస్తులు జప్తు

బెంగళూరు, జూలై 5, కన్నడ నటి రన్యా రావు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో బిగ్ అప్డేట్ వచ్చింది. బంగారం అక్రమ రవాణా, మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాత్కాలికంగా ఆమెకు సంబంధించిన రూ.34.12 కోట్ల విలువైన స్థిరాస్తులను జప్తు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద ఈ చర్య తీసుకుంది. స్వాధీనం చేసుకున్న ఆస్తులు బెంగళూరు, తుమకూరు జిల్లాల్లో ఉన్నాయి, వాటిలో విలాసవంతమైన ఇల్లు, ప్లాట్, పారిశ్రామిక భూమి, వ్యవసాయ భూమి ఉన్నాయి.సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసులో ముంబై విమానాశ్రయంలో ఇద్దరు విదేశీయులు (ఒక ఒమన్, ఒక యుఎఇ నివాసి) రూ.18.92 కోట్ల విలువైన 21.28 కిలోల బంగారంతో పట్టుబడ్డారు. దీనికి కొన్ని రోజుల ముందు మార్చి 3న బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో 14.213 కిలోల బంగారంతో రన్యా రావును అరెస్టు చేశారు. దీని విలువ రూ.12.56 కోట్లు. రూ.2.67 కోట్ల నగదు, రూ.2.06 కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు కూడా అతని ఇంటి నుండి స్వాధీనం చేసుకు న్నారు.రన్యా రావు అతని సహచరుడు తరుణ్ కొండూరు రాజు ఇతరులు వ్యవస్థీకృత బంగారు స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను నడుపుతున్నారని దర్యాప్తులో తేలింది. ఈ బంగారాన్ని దుబాయ్, ఉగాండా ఇతర దేశాల ద్వారా భారతదేశానికి తీసుకువచ్చారు. అక్రమ రవాణా కోసం తప్పుడు కస్టమ్ డిక్లరేషన్‌లను ఉపయోగిం చారు. బంగారాన్ని స్విట్జర్లాండ్ లేదా అమెరికాకు పంపినట్లు చూపించారు. వాస్తవానికి దీనిని భారతదేశానికి తీసుకువచ్చారు.

# రచ్చెక్కుతున్న ఇంటి పోరు

హైదరాబాద్, జూలై 5, బీఆర్ఎస్ లో కల్వకుంట్ల కవిత తుపాను కొనసాగుతూనే ఉంది. నిత్యం ఏదో ఒక కాంట్రవర్సీ కామెంట్స్ చేస్తూ ఆమె అయితే వార్తల్లో ఉంటున్నారు కానీ పార్టీ మాత్రం బద్నాం అవుతుంది. కల్వకుంట్ల కవిత అసంతృప్తి ఇప్పట్లో చల్లారేటట్లు కనిపించడం లేదు. సొంత సోదరుడు కేటీఆర్ ను ఆమె లక్ష్యంగా చేసుకుని చేస్తున్న కామెంట్స్ పార్టీ క్యాడర్ ను కూడా కొంత ఆవేదనకు గురి చేస్తున్నాయి. కల్వకుంట్ల ఇంట్లో ఈ విభేదాలు ఎవరూ ఊహించనవి. కేటీఆర్, కవిత, హరీశ్ రావు అందరూ కలసి కేసీఆర్ కు అండగా ఉంటారని అనుకున్నారు. కానీ ఇప్పుడు కవిత చేస్తున్న కామెంట్స్ తో పాటు కేటీఆర్ మొండిపట్టు పట్టడం వంటివి చూస్తుంటే రాను రాను ఈ వివాదం మరింత ముదురుతుందని, సద్దుమణిగే అవకాశాలు లేవన్నది స్పష్టంగా తెలుస్తుంది. కల్వకుంట్ల కవిత తన ఫోన తో పాటు తనఇంట్లో వారి ఫోన్లు కూడా గత ప్రభుత్వంలో ట్యాప్ అయినట్లు అనుమానం వ్యక్తం చేయడంతో అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాదనకు ఊతమిచ్చినట్లయింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరు నేరుగా ప్రస్తావించకపోయినప్పటికీ ఆయనతో పాటు మరికొందరు కుటుంబ సభ్యులను కూడా టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. కేసీఆర్ పక్కనే కోటరీలాగా మారి ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారని కవిత పదే పదే ఆరోపిస్తున్నారు. సంతోష్ రావు గురించి కవిత ఈ వ్యాఖ్యలు చేశారని అంటున్నారు. ఇక కవిత చేసిన వ్యాఖ్య కూడా పార్టీలోనే కలకలం రేపేదిగా ఉంది. ఎప్పటికైనా తాను ముఖ్యమంత్రిని అవుతానని ఆయన అన్నమాట ఇప్పుడు గులాబీ పార్టీలో గుబులుపుట్టిస్తున్నాయి... కల్వకుంట్ల కవిత అసలు టార్గెట్ ముఖ్యమంత్రి అన్నట్లుగానే మాట్లాడటంతో ఇంక వివాదం మరింత పీక్స్ కు చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంటిపోరు కారు పార్టీలో ఇబ్బందిగా మారిందని సోషల్ మీడియాలో గులాబీ పార్టీకి చెందిన కార్యకర్తలే కామెంట్స్ చేస్తున్నారు. ఈ వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టి పార్టీని అధికారంలోకి తెచ్చే ప్రయత్నం చేయాలని, ఇలాగే కుటుంబంలో వివాదాలు కొనసాగితే కాంగ్రెస్ కు మరోసారి అవకాశం చేజేతులా ఇచ్చినట్లవుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇటు కవిత అటు కేటీఆర్ ఇద్దరూ ఎవరు చెప్పినా వినే పరిస్థితుల్లో లేకపోవడంతో ఇప్పుడప్పుడే ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడే అవకాశం కనిపించడం లేదని స్పష్టంగా తెలిసింది.

## తెలంగాణలో 13 పార్టీలకు నోటీసులు

హైదరాబాద్, జూలై 5,తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరు సంవత్సరాలుగా ఎటువంటి ఎన్నికల్లోనూ పోటీ చేయని రాజకీయ పార్టీలకు తమ గుర్తింపును కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ మేరకు రాష్ట్రంలోని 13 రాజకీయ పార్టీలకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. తమ పార్టీల పేరును రిజిస్టర్డ్ జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఈసీ పేర్కొంది. ఈ చర్యలు తీసుకునేందుకు గాను ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.పార్టీల పేరుతో దినపత్రికల్లో ప్రకటనలు, సోషల్ మీడియాల్లో ప్రచారం చేయడంతో పాటు.. ఆయా పార్టీలను జాబితా నుంచి తొలగించాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన ప్రతిపాదనలను ఈ నెల 10వ తేదీలోపు సమర్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారుల నుంచి అందే నివేదికను కేంద్ర ఎన్నికల కమిషన్‌కు పంపనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా రాజకీయ పార్టీల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. గతంలో కూడా కేంద్ర ఎన్నికల సంఘం ఇలాంటి చర్యలు తీసుకుంది.నోటీసులు అందుకున్న పార్టీల్లో హన్మకొండ జిల్లాకు చెందిన తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ, హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ, జాగో పార్టీ, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్, తెలంగాణ లోక్ సత్తా పార్టీ, తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం, యువ పార్టీ ఉన్నాయి. అలాగే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్-పూలే), తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ కూడా ఈ జాబితాలో ఉన్నాయి.రంగారెడ్డి జిల్లాకు చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ, జాతీయ మహిళా పార్టీ, యువ తెలంగాణ పార్టీ, చివరగా వరంగల్‌కు చెందిన తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) కూడా నోటీసులు అందుకున్నాయి. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చిన్న పార్టీల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## మారిన ఆర్టీఏ కార్యాలయాలు

హైదరాబాద్, జూలై 5,తెలంగాణలోని ఓ ఆర్టీఏ ఆఫీసులో ఓ వ్యక్తికి ఊహించని అనుభవం ఎదురైంది. దాన్ని చూసి ఆయన ఎన్నాళ్ల కెన్నాళ్లకు అంటూ జరిగిన వ్యవహారాన్ని సోషల్‌మీడియా వేదికగా రాసుకొచ్చారు. ఏ ప్రభుత్వ ఆఫీసుకి వెళ్లినా ఏజెంట్లు కచ్చితంగా కనిపిస్తారు. ఒకవేళ ఏజెంట్లు లేకపోతే ఆ పని కాదు. అనే భావన వ్యక్తుల మనసులోకి బలంగా నాటుకుపోయింది. కామన్‌మేన్ లేనిపోని విధంగా కొర్రీలు పెడతారు. అదే ఏజెంట్లు వెళ్తే క్షణాల్లో చేసి పెడతారు. ఆ విధంగా తయారయ్యారు అధికారులు. తాజాగా హైదరాబాద్‌లోని ఓ వ్యక్తి వెహికిల్ రిజిస్ట్రేషన్ కోసం చాలాకాలం తర్వాత ఆర్టీఏ ఆఫీసుకు వెళ్లారు. అక్కడ పరిస్థితి చూసి షాకయ్యారు. ఇంతకీ తాను వచ్చింది ఆర్టీఓ ఆఫీసు.. లేక ఏదైనా ప్రైవేటు కంపెనీ అన్న డౌట్ వచ్చింది. ఎందుకంటే అక్కడ పరిస్థితి చాలా తేడాగా కనిపించింది. ఒకప్పుడు ఆర్టీఓ ఆఫీసుకు వెళ్లగానే ఈగలు మూసినట్టు మూగేవారు ఏజెంట్లు. ప్రస్తుతం ఒక్క ఏజెంట్ కూడా కనిపించలేదు. వెయ్యి.. రెండు వేలు అవుతుందని చెప్పే దళారీలు కనిపించేవారు. ఏజెంట్లకు బదులు ఆర్టీఏ సిబ్బంది ఎటు వెళ్లాలో.. ఏం చేయాలో క్లియర్‌గా చెప్పడం ఆయనకు కనిపించింది. వాహనాల రిజిస్ట్రేషన్‌కు ఏయే డాక్యుమెంట్లు కావాలో ఓపిగ్గా చెప్పారట అధికారులు. అది చూసి ఆయనకు చాలాసంతోషం అనిపించింది. ఆఫీసులో పని ముగిశాక వెహికిల్ దగ్గరకు వచ్చి అన్నీ చెక్ చేసి మీ పనైపోయింది. ఇక మీరు వెళ్లిపోవచ్చు అని చెప్పడం ఆయనకు చాలా ముచ్చటేసింది. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుని సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు లంచాల రూపంలో వారిని వేధించే పరిస్థితిపై బాధ వేసేది. ఇదంతా ఒకప్పటి మాట. తాజాగా ప్రస్తుతం ఆ పరిస్థితిలో మార్పు చూసి ఎప్పటికీ ఇలాగే ఉండిపోతే బాగుండు అనిపించిందని సోషల్ మీడియా వేదికగా రాసుకొచ్చారు. అక్కడకు వచ్చిన వారిలో చాలామందికి ఇంకా అవగాహన లేదని రాసుకొచ్చారు. వాళ్లు తెలిసిన వాళ్లను పట్టుకుని వచ్చిన సందర్భాలు కనిపించాయి తెలిపారు. తెలిసిన ఏజెంట్ ఎవరైనా దొరుకుతారా అంటూ ఫోన్‌లో ఆరా తీస్తున్న సన్నివేశాలు కనిపించాయని రాసుకొచ్చారాయన. కొందరు ఏజెంట్లు ఆర్టీఏ ఆఫీసు లోపలికి రాకుండా ప్రహరీ బయటే ఫోన్ ద్వారా గైడ్ చేస్తోన్న పరిస్థితి గమనించానని ప్రస్తావించారు. మారిన పరిస్థితిపై ప్రజల్లో ఇంకా అవగాహన రావాల్సి ఉందనిపించిందని మనసులోని మాట బయటపెట్టారు. ఈ మార్పు వెనుక అసలు కారణం బయటపెట్టారాయన. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతి నుంచే ఈ పరిస్థితులు మారినట్లు ఆయన చెప్పుకొచ్చారు. . ఈ మధ్యకాలంలో ఆర్టీఏ ఆఫీసులపై ఏసీబీ దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ పని చేసే సిబ్బంది ఒళ్లు దగ్గర పెట్టుకుని పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. వెహికిల్ చెక్ చేసిన తర్వాత వినియోగదారుల నుంచి ఏమీ తీసుకోవడానికి వాళ్లు సిద్ధంగా లేరని పేర్కొన్నారు. వినియోగదారుల పని తర్వాత మన వైపే చూడకుండా అధికారులు వెళ్లి పోతున్నారు. అది చూసి తనకు ఆశ్చర్యంతో పాటు సంతోషం వేసిందన్నాడు. సిస్టమ్.. సిస్టమ్ లా నడుస్తోందని, ఈ మార్పుకు కారణమైన రేవంత్ సర్కారుకు కృతజ్ఞతలు చెప్పుకున్నారు ఆయన.

## ఎన్బీడబ్ల్యూ ఫ్రీ కమిషనరేట్ గా రాచకొండ..

**30రోజుల్లో ఎన్బీడబ్ల్యూ కేసులను పరిష్కార దిశగా రాచకొండ పోలీసులు.. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 50,249 పిటి కేసులు ట్రయిల్స్..**

రాచకొండ ,కోర్ట్ నుండి నోటిసులు వచ్చిన గైర్హాజరు అవుతుండడంతో నాన్ బెయిలబుల్ వారెంట్స్ (ఎన్బీడబ్ల్యూ)జారీ అవుతున్నాయి..నేరస్థులు బయట తిరిగి మళ్ళీ నేరాలకు పాల్పడుతున్నట్లు రాచకొండ పోలీసుల విచారణలో వెల్లడయింది. రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో జీరో చెయ్యడమే లక్షంగా ముందుకు సాగం. గత ఏడాదిలో 1088 పెండింగ్ ఎన్బీడబ్ల్యూ కేసులున్నాయి.ఈ ఏడాది ఏప్రిల్ నటికి 2847 కేసులు ఉన్నాయి. ఎన్బీడబ్ల్యూ కోసం 9 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసామని అన్నారు.ఎన్బీడబ్ల్యూ కేసుల్లో ఏపీ,మహారాష్ట్ర, రాజేస్తాన్ లో నిందితులు ఉన్నారు. 30రోజుల్లో 2024 మంది నిందితులను కోర్టులో హాజరుపరిచాం. మిగిలిన 823నిందితులకు కోర్ట్ నోటిసులు జారీ చేయాల్సి ఉంది. 1408మందిపై 2023వరకు దీర్ఘకాలిక ఎన్బీడబ్ల్యూ జారీ అయి ఉన్నాయి..అందులో 52మంది మరణించారు.. మిగిలిన నిందితుల కేసులో కోర్టులో ట్రయిల్స్ నడుస్తున్నాయి. ఎన్బీడబ్ల్యూ కేసుల్లో 14మంది జైల్లో ఉన్నారు.. పరారీలో ఉన్న 13మంది కోర్టులో హాజరిపరిచామని అన్నారు.

# బెల్లంపల్లి రోడ్లకు మహర్ధశ

అదిలాబాద్, జూలై 5, నగరబాటతో నిర్మించిన రోడ్ల తర్వాత ఎంతో కాలానికి గానీ బెల్లంపల్లి మున్సిపల్ రహదారులకు మహర్దశ వచ్చింది. గత వైఎస్సార్ ప్రభుత్వ హాయంలో బెల్లంపల్లిలో నగరబాట పథకంలో భాగంగా విశాలమైన రోడ్లకి అంకురార్పణ జరిగింది. 2004 సంవత్సరానికి ముందు నిర్మితమైన రోడ్ల తర్వాత ఇప్ప టి వరకు రహదారులు ప్రగతికి నోచుకోలేదు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అప్పటి బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాయంలో రహదారుల దుస్థితి యధాతధంగానే ఉండిపోయింది. ఈ నేపద్యంలో మరోసారి కాంగ్రెస్ సాయంలోనే పురపాలక రోడ్లకు అదృష్టం వరించింది. రూ. 10. 10 కోట్లతో నిర్మించ తలపెట్టిన రహదారుల నిర్మాణ పనులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇటీవలనే శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే.బెల్లంపల్లి మున్సిపాలిటీలో రోజురోజుకు జనాభా ఘననియంగా పెరుగుతోంది. అందుకు తగినట్టుగా ప్రజలకు రవాణా సౌకర్యం, ట్రాఫిక్ సమస్యలకి పరిష్కారం ఒక్కటే రహదారుల అభివృద్ధి చెంద డం. ఇప్పటికే దశాబ్దాల క్రితం నుంచి బెల్లంపల్లిలో రహదారులు అభివృద్ధి ఎక్కడ వేసి న గొంగళి అక్కడనే చందంగా ఉండిపోయింది. గతంతో పోలిస్తే పట్టణీకరణ మెరుగయింది.రహదారులు కూడా మునుపటి కంటే ప్రజలకు ఓ మేరకు సౌకర్యంగానే ఉన్నాయి. ప్రస్తుత ప్రజల అవసరాలకు తగినట్టుగా, పట్టణీకరణకు అనుగుణంగా రహదారులు మరింతగా అభివృద్ధి చెందడం అవసరం. పాత ఇరుకు రోడ్ల వల్ల వాహనాల రద్దీ బాగా పెరిగిపోయింది. ట్రాఫిక్ సమస్యల వల్ల ప్రజలు నిత్యం అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ ప్రజల, పట్టణ ప్రజల తక్షణ సదుపాయాలతోపాటు భవిష్యత్తును దృష్టి లో పెట్టుకొని 4 ప్రధాన రోడ్ల వెడల్పు, కొత్త రోడ్ల నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుడుతున్నారు.ఈ రోడ్ల లో 2 సీసీ రోడ్లు,2 బీ టీ రోడ్లు గా అభివృద్ధి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ తయారయ్యిం ది. ఈ క్రమంలోనే టీ యూ ఎఫ్ ఐ డీ సీ నిధులు రూ. 10.10 కోట్లు నిధులు పట్టణ రోడ్ల అభివృద్ధి కోసం మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.నిర్దేశించిన నిర్మాణ ప్రతిపాదనల మేరకు పట్టణంలో సింగరేణి ఏరియా ఆసుపత్రి నుంచి కాంటా చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు చేయడం తో పాటు 2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్నదాదాపు 40 ఫీట్ల రోడ్డును 66 ఫీట్లు పెంచుతున్నారు. ఈ మేరకు మార్కింగ్ పనులు కూడా జరిగాయి. రూ 6.70 కోట్లతో బీటీ రోడ్డు, రూ. 2 కోట్లతో పాత జీఎం ఆఫీస్ మహాత్మగాంధీ చౌరస్తా నుంచి పోచమ్మ గుడి వరకు కిలోమీటర్ బీటీ రోడ్డు నిర్మాణం జరుగనుంది.ఈ మేరకు రోడ్డు వెడల్పు పనులు కూడా జరిగాయి. ప్రస్తుతం 15 ఫీట్లు ఉన్న ఈ రోడ్డును 30 ఫీట్ల వరకు వెడల్పు చేస్తున్నారు. కాంటా చౌరస్థా నుంచి కూరగాయల మార్కెట్, బెల్లంపల్లి బస్తి మీదుగా కిలో మీటరు పోచమ్మ దేవాలయం ప్రధాన రహదారి వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు 15 ఫీట్ల నుంచి 30 ఫీట్లు వెడల్పు చేసి కిలో మీటర్ సీసీ రోడ్డును రూ. 80 లక్షలతో నిర్మించనున్నారు. రోడ్డు పనులు కూడా కొలిక్కి వచ్చాయి. అదే విధంగా పాత బస్టాండ్ నుంచి శిశు మందిర్ స్కూల్ మీదుగా షంషీర్ నగర్ వరకు 700 మీటర్ల సీసీ రోడ్డును రూ. 60 లక్షల తో నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం ఉన్న 15 ఫీట్లు ఉన్న రోడ్డును 30 ఫిట్ల వరకు వెడల్పు చేసి రోడ్డు నిర్మించనున్నారు. పట్టణంలో నూతనంగా చేపట్టనున్న విశాలమైన రహదాల నిర్మాణానికి ప్రజలు, వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలి. మున్సిపాలిటీ అభివృద్ధి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. ఇరుకు రోడ్లు విశాలంగా అభివృద్ధి చెందితే బెల్లంపల్లి పట్టణ ప్రజల రవాణా కష్టాలు తొలగిపోతాయి.రోడ్డుకు అడ్డంగా ఉన్న సింగరేణి విద్యుత్ స్తంభా లు, ప్రహరీలు, ప్రభుత్వ విద్యుత్ స్తంభా లు, పెరిగిన చెట్ల విషయంపై ఆయా శాఖలకు ఇప్పటికే లేఖ లు రాశాం. శంకుస్థాపన జరిగిన రహదాల నిర్మాణ పను లు శీఘ్రగతిన చేపడతాయని కమిషనర్ తెలిపారు

## సిగాచీలో గల్లంతైన వారి సంగతేంటీ

హైదరాబాద్ జూలై 5, హైదరాబాద్ శివారులోని పాశమైలారం లో జరిగిన సిగాచి పరిశ్రమ ప్రమాదంలో గల్లంతయిన వారి ఆచూకీపై స్పష్టత లేదు. వారు కాలి బూడిత అయిపోయి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చివరి నిమిషం వరికి మీ వాళ్ళ ఆచూకీ కోసం ప్రయత్నిస్తామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వం తరపున మీకు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చెబుతున్నారు. కానీ గల్లంతయిన వారి పేర్లు అధికారికంగా ప్రకటించడానికి నిరాకరిస్తున్నారు. సిగాచీ కంపెనీ ప్రమాదంలో గల్లంతైన కార్మికుల విషయంలో సందిగ్ధత ఆ కుటుంబాలను వేదనకు గురి చేస్తోంది. 9 మంది కార్మికులు గల్లంతయినట్టుగా యాజమాన్యం, జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఐదు రోజులు గడుస్తున్నా మృతదేహాలు లభించకపోవడంతో పూర్తిగా దగ్ధమైపోయి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శిథిలాల తొలగింపు ప్రక్రియ పూర్తి కావొస్తోంది. గల్లంతైన వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని సిఎస్ నేతృత్వంలోని కమిటీ గుర్తించినట్ చెబుతున్నారు. బాధిత కుటుంబాలతో సమావేశమైన సిఎస్ రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ పరిస్థితి ఏంటని గలంతైన కార్మికుల కుటుంబ సభ్యులు నిలదీసినట్లుగా తెలు?సతోంది. చాలామంది కాలిపోయినట్టుగా గుర్తించాం, ఖచ్చితంగా అందరికీ న్యాయం చేస్తామంటూ హామీనిచ్చారు. సమావేశం నుంచి బయటకు వస్తున్న కలెక్టర్ కాళ్లపై పడ్డ బాధిత కుటుంబాలు.. కనీసం వారి వివరాలు అయినా ప్రకటించాలని కోరుతున్నారు. అయితే గల్లంతైన కార్మికులకు నష్టపరిహారంపై ఎలాంటి క్లారిటీ ని అధికారులు ఇవ్వలేదు. మృతదేహాలు లభ్యం కాకపోతే నష్ట పరిహారం ఇచ్చే అవకాశం లేనట్లేనని చెబుతున్నారు. లాకర్ రూంలో లభించిన సెల్ ఫోన్లు కాంట్రాక్టు కార్మికులవేనన్న అనుమానం వ్యక్తమవుతోంది. వారంతాత ?ప్పుడు కనిపించడం లేదు. కాంట్రాక్టు కార్మికులపై ఎలాంటి ప్రకటనా చేయని యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం అవుతోంది. గల్లంతైన కార్మికుల విషయంలో ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకోవాలన్న విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి. సిగాచి పరిశ్రమలో మృతి చెందిన వారికి కోటి పరిహారాన్ని కంపెనీ ప్రకటించింది. ఇవి అందాలంటే.. ఆయా కుటుంబాలకు ఖచ్చితంగా ప్రమాదంలో చనిపోయారన్న డెత్ సర్టిఫికెట్ ఉండాలి. కానీ పూర్తి స్థాయిలో కాలిపోయి.. ఆనవాళ్లు కూడా లభించని వారి కుటుంబాలకు అటు మనుషులు.. ఇటు పరిహారం కూడా లభించే అవకాశం లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. వారంతా ఆవేదనకు గురవుతున్నారు. వీరి సమస్యకు పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. చైర్మన్ గా డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఉంటారు. డా.టి. ప్రతాప్ కుమార్, డా. సూర్య నారాయణ, డా.సంతోష్ గుగే సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దుర్ఘటనపై విచారణ చేసి బాధితులతో మాట్లాడి నెల రోజుల్లో నివేదిక సమర్పించాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటికే ఈ కమిటీ ప్రమాద స్థలాన్ని పరిశఈలించింది. సిగాచి పరిశ్రమలో ప్రమాదంపై దర్యాప్తునకు నియమించిన కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ఎమెరిటస్ శాస్త్రవేత్తగా ఉన్నారు. సభ్యుడిగా ఉన్న టి. ప్రతాప్ కుమార్ ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్, సూర్యనారాయణ మాత్రం చెన్నైలోని సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో శాస్త్రవేత్తగా పని చేసి రిటైర్ అయ్యారు. సంతోష్ గుగే పుణేలోని నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీ భద్రతా అధికారి ఉన్నారు.

## పుస్తకాలతో రా'బడి'

నల్గొండ, జూలై 5, విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలన్న ఆకాంక్షతో వారి తల్లిదండ్రులు చదువు కోసం ఎంత ఖర్చు పెట్టడానికైనా వెనుకాడడం లేదు. ఈ నిర్ణయమే ప్రైవేటు పాఠశాలల రావడానికి రాజమార్గంగా మారింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఓ వైపు ఫీజులు భారం మోస్తుండగా మరో వైపు వారిపై పుస్తకాల కొనుగోలు పేరుతో ఖర్చుల దరువు వాయిస్తున్నారు.తప్పనిసరిగా తమ పాఠశాలల్లోనే పుస్తకాలను కొనుగోలు చేయాలనే నిబంధన పెడుతుండడంతో తల్లిదండ్రులు చేసేదేమీ లేక అడిగినంత డబ్బులు చెల్లించి కొనాల్సిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్త కాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ విక్రయించరాదని ప్రభుత్వ నిబంధనలు ఉన్న విద్యాశాఖ అధికారుల మామూళ్ల మత్తు కారణంగా వాటిని పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. దీంతో జిల్లాలో ప్రైవేట్ బడిలో పుస్తకాలు అమ్మకాల దందాను యథేచ్ఛగా కొనసాగుతుంది. ఇది చాలాదన్నట్టు యూనిఫాం, మెటీరియల్, షూస్, టై, బెల్ట్ దందా వేరే. దీంతో తల్లిదండ్రులకు పిల్లల చదువు పెను భారంగా మారింది. అంగడి సరుకుగా పాఠశాల విద్య : జిల్లాలోని పట్టణాలు, పలు గ్రామాలలో సేవ పేరుతో ప్రైవేటు పాఠశాలను స్థాపించి ఫీజుల పేరుతో లక్షల్లో డబ్బులు వసూలు చేస్తూ, విద్యను అంగడి సరుకుగా అమ్ముతున్నారు.దీనికి తోడు యాజమాన్యాలు పుస్తకాల దందా కొనసాగిస్తున్నాయి. ఖచ్చితంగా తాము సూచించిన చోటే పుస్తకాలు, నోటుబుక్స్ తీసుకోవాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. మా వద్దే పుస్తకాలు కొనాలంటూ హుకుం జారి : ప్రతి ప్రైవేటు పాఠశాలలో పుస్తకాల అమ్మకం కోసం ఒక ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి దానిలో పుస్తకాలను ఉంచి ఒక ఉపాధ్యాయున్నీ కేటాయించి యదేచ్ఛగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు.మావద్ద పుస్తకాలు కొనాలని వేరే చోట తీసుకుంటే మాత్రం బాగుండదు అని తల్లిదండ్రులకు హుకుం జారీ చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో పాఠశాల విద్యార్థుల నుండి పుస్తకాల పేరిట లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్టు తెలుస్తుంది. రూ. 3బి 5 వేల వరకు వసూళ్లు: ఎల్ కే జీ నుండి ఐదో తరగతి వరకు ప్రైవేటు పాఠశాలలు తమకు ఇష్టం వచ్చిన కంపెనీలకు చెందిన పుస్తకాలను ఎంపిక చేసుకొని వాటిని పాఠశాలలో అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం.అయితే ఈ పుస్తకాలు ఆ పాఠశాలలో తప్ప మరి ఏ ఇతర పుస్తకాల దుకాణాలలో లభ్యం కానందున ఖచ్చితంగా వారు చెప్పిన రేట్ కి అదే పాఠశాలలో లేదా వారు ఏర్పాటు చేసిన దుకాణాలలో మాత్రమే కొనాల్సివస్తుంది. దీంతో ఆ పాఠశాలలో కేవలం పుస్తకాల పేరిట ఒక్కో విద్యార్థి నుంచి తరగతిని బట్టి 3బి5 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రుల ద్వారా తెలుస్తుంది.6 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ మెటీరియల్, నోటు పుస్తకాల పేరిట ఇదే దోపిడీ కొనసాగుతుంది. పుస్తకాలపై పాఠశాలల పేర్లు: జిల్లాలోని పలు పట్టణాలలో గల కార్పొరేట్, ఇతర పాఠశాలలు పాఠ్యపుస్తకాలు, ఇతర కాంపిటీటివ్ బుక్స్, నోటు పుస్తకాల మీద తమ పాఠశాల పేరును అచ్చు వేయించి వాటిని ఆయా పాఠశాలలో విద్యార్థులు వాడాలని ఆదేశిస్తున్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు నోటు పుస్తకాలను సైతం ఎక్కువ రేటు చెల్లించి అక్కడే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పెరుగుతున్న అదనపు భారం: పుస్తకాలతో పాటుగా షూస్, టై బెల్ట్ పేరున మరో రకమైన దందా నడుస్తుంది. ఆన్లైన్ యాప్స్, ఎగ్జామ్ ఫీజు పేరిట తల్లిదండ్రుల నుండి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు అందిన కాడికి డబ్బులు దండుకుంటున్నాయి. దీంతో వారిపై అదరపు ఆర్థిక భారం పడుతుంది.మొత్తానికి సేవ పేరిట ఏర్పాటు చేసిన ప్రైవేటు పాఠశాలలు నిలువు దోపిడీకి నిలువుటద్దాలుగా మారిపోయాయనడంలో ఎటువంటి సందేహం లేదని మేధావులు, విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

## నేడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారత ప్రజలకు లభించిన 'అన్మోల్ రతన్' (అమూల్యరత్నం) అని కితాబు పొందిన ప్రజాసేవకుడు, బాబూ జగ్జీవన్ రామ్. పండిట్ నెహ్రూ నుంచి కార్యదక్షుడిగా మన్ననలను పొంది, అగ్రశ్రేణి నాయకుల్లో ఒకడుగా, భారత స్వాతంత్ర్య ఉద్యమంలోను, నవభారత నిర్మాణంలో ఉదాత్తమైన పాత్ర నిర్వహించిన జగ్జీవన్ రామ్, 1908, ఏప్రిల్ 5న బిహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లా, చాంద్వా గ్రామంలో బసంతీదేవి, శోభిరామ్ దంపతులకు జన్మించారు. అప్పటి ఆచారాల ప్రకారం 8వ ఏటనే బాల్యవివాహం జరిగింది. ప్రాథమిక పాఠశాల విద్య ముగిసిన తర్వాత 1928లో ఆయన కాశీని వదలి కలకత్తాకు వెళ్లి అక్కడ 1931లో బిఎస్సీ డిగ్రీని పొందారు. చదువుకునే రోజుల్లో మదన్ మోహన మాలవ్యా, పండిత గోవింద వల్లభ పంత్‌లతో పరిచయం ఏర్పడింది. విద్యాభ్యాసం ముగిసిన తర్వాత బాబూ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి దళితుల సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1933లో భార్యా వియోగం జరగడంతో, 1935లో సంపన్న కుటుంబానికి చెందిన 'ఇంద్రాణి'ని వివాహం చేసుకున్నారు. బిహార్ రాష్ట్ర హరిజన సేవా సంఘ కార్యదర్శిగా పనిచేసారు. బిహార్‌లో భూకంపం సంభవించినప్పుడు మహాత్మాగాంధీతో పాటు జగ్జీవన్ రామ్ సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.. డాక్టర్ రాజేంద్రప్రసాద్, టక్కర్ బాబాల ఆశీర్వాదంతో రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి నాటి శాసనసభకు ఎన్నికయ్యారు. 1935 ఇండియా చట్టం కింద రాష్ట్రాల్లో మంత్రివర్గాలు ఏర్పడినప్పుడు బిహార్ రాష్ట్ర మంత్రివర్గంలో ఆయన మొదటిసారి పార్లమెంటరీ కార్యదర్శి అయ్యారు. 1937లో బిహార్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రిగా పనిచేశారు. వ్యష్టి సత్యాగ్రహంలో పాల్గొని హజారిబాగ్ జైల్లో ఉన్నప్పుడు ఆయనకు జయప్రకాశ్ నారాయణ్‌తో పరిచయం ఏర్పడింది. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, జగ్జీవన్ రామ్, జయప్రకాశ్ నారాయణ్‌లు బిహార్ త్రిమూర్తులుగా పేరు తెచ్చుకున్నారు. 1946లో నెహ్రూ నాయకత్వంలో అవిభక్త భారత్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో కార్మికశాఖను నిర్వహించారు. 1947లో అంతర్జాతీయ కార్మిక సమావేశంలో పాల్గొని తిరిగివస్తుండగా, బస్రా సమీపంలో ఆయన ప్రయాణం చేస్తున్న విమానం ప్రమాదానికి గురైంది. తీవ్రంగా గాయపడిన ఆయన నెల రోజులపాటు బ్రిటీష్ సైనిక ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆ తర్వాత 1948లో హైదరాబాద్‌లో జరిగిన దళిత వర్గాల మహాసభకు ముదిగొండ లక్ష్మయ్య అధ్యక్షత వహించగా, జగ్జీవన్ రామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 1952లో నెహ్రూ మంత్రివర్గంలో తపాలాశాఖను, 1956లో రైల్వేశాఖను నిర్వహించారు. తదనంతరం వ్యవసాయశాఖ మంత్రిగా దేశంలో హరి త విప్లవానికి కారణభూతుడై ఆహార ధాన్యాలను నిల్వ చేయడానికి వీలుగా "?భరత ఆహార సంస్థ" (ఎఫ్‌సిఐ), సెంట్రల్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్‌లను ఏర్పా టు చేశారు. నెహ్రూ అనంతరం లాల్‌బహదూర్ శాస్త్రీ, ఇందిరాగాంధీ మంత్రివర్గంలో మళ్లీ కార్మిక, ఉపాధి కల్పనాశాఖలు లభించాయి. 1967లో వ్యవసాయశాఖకు మారారు. కిద్వాయ్ తర్వాత వ్యవసాయశాఖను సమర్ధవంతంగా నిర్వహించారన్న పేరు సంపాదించుకున్నారు. కాంగ్రెస్ రెండుగా చీలినప్పుడు ఇందిరాగాంధీ పక్షాన ఉంటూ 1969లో బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో జగ్జీవన్ రామ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. తర్వాతికాలంలో ఆయన రక్షణ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. 1976లో దేశంలో విధించిన అత్యవసర పరిస్థితికి నిరసనగా కాంగ్రెస్ పార్టీకి, మంత్రిపదవికి రాజీనామా చేశారు. తర్వాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ అనే పార్టీని స్థాపించారు. బాబూ జగ్జీవన్ రామ్ ప్రజాభిమానం కలిగిన నాయకులు. 1977, మార్చి 6న గుంటూరులో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగాన్ని వినడానికి గత 38 ఏళ్లలో ఎన్నడూ రానంతమంది జనం వచ్చారు. రామ్‌కు ఆంధ్రా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. అలుపెరుగని తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానికి ఇక సెలవంటూ, 1986, జులై 6న ఈ లోకాన్ని వీడారు.

# నాగబాబుకు పదవీ యోగ్యం లేనట్టేనా

విజయవాడ, జూలై 5, జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవి దక్కే అవకాశం కనిపించడం లేదు. ఆయనకు మంత్రి పదవి వస్తుందని అందరూ భావించారు. అంతకు ముందయితే నాగబాబుకు శాఖలను కేటాయిస్తూ కూడా పెద్దయెత్తున ప్రచారం జరిగింది. అయితే ఇప్పటి వరకూ నాగబాబుకు మంత్రిపదవి ఊసే ఇప్పుడు వినపడటకపోవడం వెనక అనేక కారణాలున్నాయని అంటున్నారు. ఎమ్మెల్సీ అయిన వెంటనే నాగబాబును మంత్రి పదవిలోకి తీసుకుంటామని స్వయంగా పవన్ కల్యాణ్ తో పాటు చంద్రబాబు నాయుడు కూడా మీడియా చిట్ చాట్ లో ప్రకటించడంతో ఆయనకు మంత్రి పదవి ఖాయమనుకున్నారు. కానీ తర్వాత ఇటు చంద్రబాబు, అటు పవన్ కల్యాణ్ లు ఇద్దరూ ఈ విషయంలో కొంత ఆలోచనలో పడినట్లు సమాచారం.నాగబాబుకు సినిమాటోగ్రఫీ శాఖ ఇస్తారని ప్రచారం కూడా జరిగింది. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల ప్లస్ లు, మైనస్ లు బేరీజు వేసుకుంటే తీసుకోకపోవడమే మంచిదన్న నిర్ణయానికి వచ్చినట్లుంది. ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో ఇంకా ఒక పదవి ఖాళీగా ఉంది. ఆ పదవిలో నాగబాబు కంటే వేరు వారికి ఇస్తే రాజకీయంగా కొంత ప్రయోజనం చేకూరుతుందని చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇద్దరూ భావించినట్లు తెలిసింది. నిజానికి నాగబాబుకు సామాజికవర్గం కూడా శాపంగా మారింది. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు కేబినెట్ లో జనసేన నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లు ఉన్నారు. అందులో నాదెండ్ల మనోహర్ మినహాయిస్తే మిగిలిన ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారు. నాగబాబుకు కూడా పదవి ఇస్తే నలుగురిలో ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవులు ఇచ్చినట్లవుతుంది. కాపుల్లో అసంతృప్తి...



అలాగే తెలుగుదేశం పార్టీలో నూ కాపు సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి టీడీపీ కూడా మంత్రి పదవులు ఇచ్చింది. పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు కూడా కేబినెట్ లో ఉండటంతో ఎక్కువ మంది కాపులకు కేబినెట్ లో అవకాశం ఇచ్చినట్లవుతుందన్న భావన కలుగుతుందని చంద్రబాబు నాయుడు కూడా పవన్ తో చెప్పినట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీలోనూ కాపు సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అనేక మంది మంత్రి పదవి కోసంఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో నాగబాబును మంత్రివర్గంలో తీసుకుంటే కాపు సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఒకింత అసంతృప్తికి లోనయ్యే అవకాశముందన్న అంచనాలు కూడా మంత్రిపదవి దక్కకపోవడానికి కారణంగా చెబుతున్నారు. రాజకీయ నేత కాకపోవడంతో... నాగబాబు రాజకీయ నేత కాదు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశం లేదు. ప్రజల్లో నేరుగా గెలిచింది లేదు. ఇప్పటి వరకూ ఎమ్మెల్సీలకు చంద్రబాబు మంత్రివర్గంలో చోటు కల్పించలేదు. ఎమ్మెల్సీగా ఒకరికి అవకాశమిస్తే వారి నుంచి కూడా డిమాండ్ అధికమవుతుందని అంటున్నారు. సినిమా నటుడిగా ప్రజల్లోకి పెద్దగా తిరగలేని నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చినందున ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువని భావించి చంద్రబాబు పవన్ కల్యాణ్ కు నచ్చ చెప్పి అంగీకరింప చేసినట్లుతెలిసింది. మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతోనే నాగబాబు కూడా ఎమ్మెల్సీ పదవి వచ్చిన తర్వాత పెద్దగా యాక్టివ్ గా కనిపించకపోవడానికి కారణమిదేనని అంటున్నారు. మొత్తం మీద నాగబాబుకు మంత్రి పదవి దక్కడం ఇప్పట్లో లేనట్లే కనిపిస్తుంది.

# ఏపీ పింఛన్ అనర్హులపై వేటు

## 10 శాతం మంది దొంగ సర్టిఫికెట్లే

విజయవాడ, జూలై 5, దివ్యాంగుల పింఛన్లలో అక్రమాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. గత ప్రభుత్వ హయాంలో అనర్హులు అక్రమంగా సర్టిఫికెట్లు పొందినట్లు గుర్తించారు. ఇప్పటివరకు లక్ష మంది అనర్హులను గుర్తించి పింఛను నిలిపివేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దళారులు, వైద్యులు కుమ్మక్కై ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. పరీక్షలకు హాజరుకాని వారిలోనూ అనర్హులు తేలారు. త్వరలోనే దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింఛన్‌ల అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది.. ముఖ్యంగా దివ్యాంగుల పింఛన్లలో అక్రమాలు జరిగాయని గుర్తించింది. గత ప్రభుత్వ హయాంలో కొందరు అనర్హులు అక్రమంగా సర్టిఫికెట్లు పొందారని ఆరోపణలు వచ్చాయి.. ఈ మేరకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఐదారు నెలలుగా అనర్హులను గుర్తించి పింఛన్లు తొలగించే ప్రక్రియను చేపట్టింది. ఈ మేరకు చేపట్టిన తనిఖీల్లో.. ఇప్పటివరకు లక్ష మంది అనర్హులను గుర్తించారు.. వారికి పింఛను ఆపే విషయమై ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.గత ప్రభుత్వంలో కొందరు దళారులు, వైద్యులు కుమ్మక్కయ్యారనే విమర్శలు వచ్చాయి. దివ్యాంగులకు సర్టిఫికెట్లు ఇప్పించేందుకు ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు డబ్బులు వసూలు చేశారనే ఆరోపణల వచ్చాయి. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగ పింఛన్ల కోటాలో వినికిడి లోపంతో పాటుగా మానసికంగా సమస్యలు (ఒకటి కంటే ఎక్కువ వైకల్యాలు) ఉన్నట్లుగా తప్పుడు సర్టిఫికెట్లు సృష్టించారని గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకు రూ.6 వేల చొప్పున 7.86 లక్షల మంది దివ్యాంగులకు పింఛను పంపిణీ చేస్తున్నారు. అయితే వీరిలో చాలామందికి పరీక్షలు నిర్వహించారు.. అయితే చాలామంది ఈ పరీక్షలకు రాకుండా దూరంగా ఉన్నారు.. అయితే వచ్చిన వారిలో కూడా ఎక్కువ మంది అనర్హులుగా తేలారట.దివ్యాంగులు, ఆరోగ్య పరమైన సమస్యలున్న వారి కోటాలో రూ.6 వేలు, రూ.15 వేల పింఛన్లు తీసుకునే వారు ఉన్నారు. వారిలో చాలామంది అనర్హులు ఉన్నారని ఆరోపణలు రాగా.. వెంటనే ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఆరోగ్యశాఖ, సెర్ప్ అధికారుల ఆధ్వర్యంలో దివ్యాంగుల కోటాలో పింఛన్‌లు పొందుతున్నవారికి వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.5 లక్షల మందికి పరీక్షలు చేయించుకోవాలని సమాచారం ఇవ్వగా.. వీరిలో 50 వేల మంది అసలు పరీక్షలు చేయించుకోవడానికి రాలేదు. మిగిలిన వారిలో దాదాపు 3 లక్షల మందికి వైకల్యాలు ఉన్నట్లు గుర్తించారు అధికారులు. 'మిగిలిన వారిలో 60 వేల మందికి 40% కంటే తక్కువ వైకల్యం.. మరో 40 వేల మందికి వైకల్యం ఉన్నా కోలుకునే అవకాశం ఉంది' అని తేలిందట. నవంబర్ వరకు ఈ పరీక్షలు జరుగతాయంటున్నారు.ఏపీ వ్యాప్తంగా చూస్తే.. విజయనగరం, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో ఎక్కువమంది అనర్హులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత శ్రీకాకుళం, కృష్ణా, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఎక్కువమంది అక్రమంగా సర్టిఫికెట్లు పొందారని గుర్తించారు. ప్రతి నెలా రూ.15 వేల పింఛను తీసుకునేవారు మొత్తం 24 వేల మంది ఉంటే.. వారిలో 23,763 మందికి పరీక్షలు చేయగా 13 వేల మంది అనర్హులుగా గుర్తించారు. అయితే వీరి పింఛన్ విషయంలో ఏం చేయాలన్న దానిపై అధ్యయనం చేస్తోంది ప్రభుత్వం. ప్రస్తుతానికి వారి పింఛను ఆపే విషయమై ఇంకా నిర్ణయం తీసుకోలేదని సమాచారం. రూ.6 వేల పింఛను తీసుకునే వారు 7.86 లక్షల మంది ఉంటే.. పరీక్షలకు పిలిచిన వారి సంఖ్య 4.50 లక్షలు కాగా.. హాజరు కాని వారు 50 వేలమంది ఉన్నారు. వైకల్య సమస్య ఉన్నవారు 2 లక్షల మంది కాగా.. అనర్హులు లక్ష మంది అని తేలింది.. వీరికి పింఛన్ కట్ చేసే అవకాశం ఉంది.. దీనిపై త్వరలో ఓ క్లారిటీ వస్తుందని భావిస్తున్నారు.

# 100 కోట్లతో యోగా, సహజ చికిత్సలాయం

గుంటూరు, జూలై 5,కేంద్ర ప్రభుత్వం నుంచి మరో శుభవార్త అందింది. గుంటూరు సమీపంలో మరో కేంద్ర సంస్థ ఏర్పాటు కాబోతోంది. ప్రత్తిపాడు మండలం నడింపల్లి సమీపంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర యోగా, సహజ చికిత్సల పరిశోధనాలయం సెంట్రల్ యోగా,రీసెర్చి సెంటర్ ఏర్పాటు కానుంది. 15 ఎకరాల విస్తీర్ణంలో 94కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే ఈ కేంద్రానికి పూర్తి నిధులు కేంద్ర ప్రభుత్వమే అందిస్తుంది. ఈ ప్రాజెక్టును ఆయుష్ మంత్రిత్వ శాఖ మంజూరు చేసిందని కేంద్ర టెలికమ్యూనికేషన్ల సహాయమంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.గుంటూరు ఎంపీగా ఎన్నికైనప్పటి నుంచి కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో డైనమిక్‌గా వ్యవహరిస్తున్న పెమ్మసాని ఈ ప్రాజెక్టును కూడా సాధించారు. దీనికి నడింపల్లి సమీపంలో 15 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది. ఇక్కడ 100 పడకల ఆసుపత్రి, పరిశోధనాలయంతో పాటు సిబ్బంది వసతి గృహాలను కూడా నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టును మంజూరు చేసింనందుకు పెమ్మసాని కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు." ఈ ప్రాజెక్టుకు పూర్తి నిధులు కేంద్రమే ఇస్తుంది. దాదాపు 150మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. పేదలకు పూర్తి ఉచితంగా, మధ్యతరగతి వారికి తక్కువ ఖర్చుతో ఇక్కడ చికిత్సలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. గుంటూరుకు కేంద్ర సంస్థ రావడం గర్వకారణమని, దానిని మంజూరు చేసినందుకు ప్రధానికి కృతజ్ఞతలు "-డా.పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయమంత్రితెలిపారు. గుంటూరు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైనప్పటి నుంచి పెమ్మసాని డైనమిక్‌గా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుంచి వీలైనన్ని ఎక్కువ ప్రాజెక్టులు సాధిస్తున్నారు. గుంటూరులో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అనేక పనులు సాధించారు. గుంటూరులో ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్న రైల్వే గేట్ల వద్ద ఆర్ఓబీలను సాధించారు. రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు విషయంలో ఏళ్ల తరబడి జాప్యం జరుగుతుంటుంది. కానీ గుంటూరులో ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్న శంకర్ విలాస్ సెంటర్ వద్ద ఆర్ఓబీతోపాటు... శ్యామలా నగర్, సంజీవరెడ్డి నగర్ వంటి మొత్తం 7 ఆర్ఓబీలను సాధించారు పెమ్మసాని. పూర్తిగా 572కోట్ల రూపాయల నిధులు రైల్వేశాఖనే భరించేలా ఒప్పించగలిగారు. మంగళగిరి ఎయిమ్స్ కు జాతీయ రహదారి నుంచి ప్రత్యేకమైన రోడ్డు నిర్మాణానికి కూడా అనుమతులు సంపాదించారు.

# వ్యవసాయ కూలీ రాత మార్చిన డైమండ్

కర్నూలు జూలై 5,కంటికి కనిపించని ఆశతో.. మట్టిలో మెరిసే ఆ వజ్రం కోసం వెతుకుతూ ఎంతో మంది ఇక్కడకు వస్తుంటారు. వజ్రాల కోసం రేయింబవళ్లు గాలిస్తుంటారు. కానీ ముందే అనుకున్నట్లు మనకంటూ రాసుంటే.. అదే మన ఒళ్లో వచ్చి వాలుతుందని. అలా ఎంతో మంది వజ్రాల కోసం వేట సాగిస్తున్నా దొరకని వజ్రం.. ఓ కూలీకి దొరికింది. దీంతో ఆ కూలీ రాత మారబోతోంది. తొలకరి వర్షాలు ప్రారంభమైన తర్వాత కర్నూలులో వజ్రాలవేట ప్రారంభమవుతుంది. కొంత మంది అదృష్టవంతులకు వజ్రాలు దొరుకుతూ ఉంటాయి. ఇలా అదృష్టం ఓ మహిళా వ్యవసాయ కూలీని వరించింది. కర్నూలు జిల్లాలోని తుగ్గలి మండలంలోని పెండెగల్లు గ్రామంలో ఒక మహిళా వ్యవసాయ కూలీకి 15 క్యారెట్ల వజ్రం దొరికినట్లుత ?లుస్తోంది. కర్నూలు జిల్లాలో, ముఖ్యంగా తుగ్గలి మరియు వజ్రకరూర్ ప్రాంతాల్లో, ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వజ్రాల కోసం పొలాల్లో వెతకడం సాధారణం. ఈ ప్రాంతం వజ్రాల నిక్షేపాలకు ప్రసిద్ధి చెందింది, అదృష్టం కలిసొస్తే జీవితం మారిపోతుందనే ఆశతో స్థానికులు ఈ వేటలో పాల్గొంటారు.ఈ వజ్రాన్ని కొనుగోలు చేసేందుకు ఓ వ్యాపారి పది లక్షలు ఆఫర్ చేసినట్లుగా తెలుస్తోంది. కానీ దాని విలువ యాభై లక్షలు ఉంటుందన్న కారణంగా ఆ వ్యవసాయకూలీ కుటుంబం అమ్మకం జరపలేదు. 15 క్యారెట్ల వజ్రం చాలా ఖరీదైనది. 15 క్యారెట్ల వజ్రం అనేది చాలా పెద్ద పరిమాణంలో ఉంటుంది. సాధారణంగా, అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక క్యారెట్ వజ్రం ధర $1,000 నుంచి $20,000 (సుమారు రూ. 85,000 నుంచి రూ. 17 లక్షలు) వరకు ఉంటుంది, ఇది నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. 15 క్యారెట్ల వజ్రం, మంచి నాణ్యత కలిగి ఉంటే, దాని విలువ సుమారు $15,000 నుంచి $300,000 (రూ. 12.75 లక్షలు నుంచి




రూ. 2.55 కోట్లు) లేదా అంతకంటే ఎక్కువ లభించే అవకాశం ఉంది. పొలం పనులు చేస్తున్న ఓ మహిళా కూలీకి 15 క్యారెట్ల బరువైన వజ్రం దొరికింది. పొలం పనులు చేస్తున్న సమయంలో మట్టిలో మెరుస్తూ ఓ రాయి కనిపించింది. ఏంటా అని చూస్తే.. అది వజ్రం. దీంత ఆ కూలీ పంట పండింది. వజ్రం దొరికిన విషయం తెలిసీ.. ఈ వజ్రం కోసం అప్పుడే బేరసారాలు కూడా మొదలైనట్లు సమాచారం. అయితే బేరం కుదరకపోవటంతో ఆ కూలీ.. వ్యాపారికి అమ్మకుండా వజ్రాన్ని తన వద్దే ఉంచుకున్నట్లు తెలిసింది. వ్యాపారి వజ్రాన్ని రూ.10 లక్షలకు ఇవ్వాలని కోరితే.. ఆ కూలీ రూ.50 లక్షలు చెప్తున్నట్లు తెలిసింది. ఈ వార్త ఇప్పుడు తుగ్గలి మండలంలో హాట్ టాపిక్‌గా మారింది.మధ్యప్రదేశ్‌లోని పన్నా జిల్లాలో 2.69 క్యారెట్ల వజ్రం రూ. 50 లక్షలకు అమ్ముడుపోయిన సందర్భం ఉంది. 15 క్యారెట్ల వజ్రం, సమాన నాణ్యత ఉన్నట్లయితే, దాని విలువ రూ. 2-5 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ కావచ్చునని నిపుణులు చెబుతున్నారు. అయితే కర్నూలులో వ్యవసాయకూలీకి లభించిన 15 క్యారెట్ల వజ్రం ఖచ్చితమైన నాణ్యత, రంగు అధికారిక సమాచారం లేదు కాబట్టి ఖచ్చితమైన విలువ అంచనా వేయడం కష్టమే. వారికి ఈ అంశాల పై అవగాహన ఉండదు కాబట్టి స్థానిక వ్యాపారులకే ఇచ్చే అవకాశం ఉంది. ఒక్క వజ్రం కనుగొనడం వల్ల కూలీలు లేదా రైతుల జీవితాలు ఆర్థికంగా మారిపోతాయి. కర్నూలు ప్రాంతం లో కనుగొనబడే వజ్రాలు వాటి నాణ్యతను బట్టి విలువైనవిగా ఉంటాయి. 15 క్యారెట్ల వజ్రం అనేది అసాధారణమైన పరిమాణం అని చెబుతున్నారు. వజ్రాలు దొరికితే చాలు.. జీవితం మారిపోతుదని కూలీలు అనుకుంటారు. అందుకే ఎక్కువ మంది వర్షాకాలంలో ఇతర పనులు వదిలేసి.. వజ్రాల వేట ప్రారంభిస్తారు. మొత్తం జల్లెడ పడతారు. గతంలో పలువురికి ఇలా వజ్రాలు దొరికాయి. వారి జీవితాల్లో ఆర్థిక కష్టాలు తొలగిపోయాయి.

# స్ఫూర్తి కలిగించే మాటలతో మాధవుడు

విశాఖపట్టణం జూలై 5, ఓ చేతిలో బీజేపీ జెండా..ఇంకో చేతిలో కూటమి అజెండా.. కలిసి నడుద్దామ్. పార్టీ కోసం కష్టపడుదాం. ఏపీ బీజేపీ కొత్త సారధి ఖుఎౌ మాధవ్ అధ్యక్షుడి హోదాలో చేసిన మొదటి కామెంట్స్. మనమేం తక్కువ కాదు..అలా అని బలహీనులం కాదంటున్నారు కమలనాథులు. ఏపీలో బీజేపీ బలం ఎంత అని అనేవాళ్లకు అదేస్థాయిలో సౌండ్‌కు రీసౌండ్ ఇస్తున్నారు. ఏపీలో బీజేపీ బలం ఎంతంటే..ఒక పార్టీని అధికారంలోకి తెచ్చేంత..ఇంకో పార్టీని అధికారంలో నుంచి దింపేంత అంటున్నారు కాషాయ లీడర్లు.కొత్త అధ్యక్ష రాక సందర్భంగా పార్టీ కోసం, కూటమి బలోపేతం కోసం..అంతే కాదు పదవుల కోసం ఇలా ఎవరి వాయిస్ వాళ్లు వినిపించారు. కూటమికి తిరుగులేదని కొందరు అంటే..సొంతంగా బలోపేతం కావాలని మరికొందరు ఆకాంక్షించారు. ఏపీలో బీజేపీని తిరుగులేని శక్తిగా తయారు చేయడమే లక్ష్యమంటున్నారు. అనూహ్యంగా బీజేపీ రథసారధి రేసులోకి వచ్చిన మాధవ్..ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. బాధ్యతలు కూడా తీసుకున్నారు. ఈ సందర్భంగా మంచి, చెడు భవిష్యత్ ప్రణాళికపై తమ ఒపీనియన్స్ వ్యక్తం చేశారు లీడర్లు.కూటమిగా ఉన్నామ్. మనకు రావాల్సిన పదవుల వాటా రావాల్సిందేనని కొందరు పట్టుబట్టారు. ఇక మరికొందరు అయితే ఒంటరిగా అధికారంలోకి వచ్చేందుకు శ్రమించాలంటున్నారు. ఇంకొందరు కీలక లీడర్లు అయితే.. చాలా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసి బీజేపీ కార్యకర్తలను ఆలోచింపజేసేలా మాట్లాడారు. కూటమిగా మనకు 57శాతం ప్రజల మద్దతు ఉంది. ఇంకా 43 శాతం జనం మద్దతు బీజేపీ సొంతంగా దక్కించుకునేలా పనిచేయాలన్నది పలువురు లీడర్ల సూచన. ఎవరి వాయిస్ ఎలా ఉన్నా..ఆర్ఎస్ఎస్ బ్యాగ్రౌండ్ ఉన్న మాధవ్‌కు ఏపీ బీజేపీ అధ్యక్ష పగ్గాలు దక్కడం అయితే పార్టీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తోంది.బీజేపీ ఓటు షేర్ కూడా 20శాతానికి పెంచుకుంటామని చెప్తున్నారు. రాజకీయ ప్రత్యర్థి అన్న విషయం మర్చిపోవద్దంటున్నారు కమలనాథులు. అందుకే లోకల్ బాడీ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ పెట్టి దూకుడుగా పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.వైసీపీని, జగన్‌ను ఎదుర్కోవడం ప్రధాన ఎజెండాగా పెట్టుకోవాలని..కూటమిగా ఉన్నప్పుడు చిన్న చిన్న సమస్యలు కామన్ అన్నట్లు వాటి గురించి పెద్దగా ఆలోచించొద్దంటూ సీనియర్ లీడర్లు చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

# కనిపిస్తున్న కొత్త చంద్రబాబు

తిరుపతి, జూలై 5, రేపే నోటిఫికేషన్ వస్తుంది..మరో నెల రోజుల్లో ఎన్నికలు ఉంటాయన్నట్లుగా..ఇప్పటినుంచే దూకుడు పెంచారు టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు. టార్గెట్ 2029 బేస్డ్‌గా పక్కా ప్రణాళిక, పకడ్బందీ వ్యూహమే రచిస్తున్నారట. అటు ప్రభుత్వంగా పాలన పరంగా కీలక నిర్ణయాలు, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూనే..కూటమి వన్స్ అగేయిన్ అంటున్నారు చంద్రబాబు. పార్టీలో అయినా..ప్రభుత్వంలో అయినా ఎక్కడా ఏ చిన్న మిస్టేక్ లేకుండా సెట్ చేస్తున్నారు.గతంలో ఎప్పుడూ చంద్రబాబు పనితీరు ఇలా ఉండేది కాదంటున్నారు ఆయన గురించి బాగా తెలిసిన వాళ్లు. ఎన్నికల్లో గెలిచామంటే నాలుగేళ్లు పాలన మీదే దృష్టి పెట్టి లాస్ట్ వన్ వయర్‌లో ఎలక్షన్స్ కోసం పని చేసే వారని..కానీ ఇప్పుడు స్ట్రాటజీ మార్చినట్లు కనిపిస్తోందంటున్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకోగానే..ప్రజల తలుపు తట్టడం..ఇంటింటికి టీడీపీ..సుపరిపాలనలో తొలి అడుగు అంటూ..తన మార్క్ రాజకీయంవేంటో చూపిస్తున్నారని అంటున్నారు.వాస్తవానికి ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో చెప్పుకోదగ్గ స్థాయి వ్యతిరేకత ఏం రాలేదు. సాధ్యం కాదు..అమలు చేయలేరన్న అపోహ ఉన్న ఒక్కో స్కీమ్ ఇంప్లిమెంట్ అవుతూ వస్తోంది. అమ్మ ఒడి వేసి అందరి దృష్టిని ఆకర్షించారు చంద్రబాబు. అన్నదాత సుఖీభవ ఇస్తే సీన్ మరోలా ఉంటుందని ఎక్స్‌పెక్ట్ చేస్తోంది కూటమి సర్కార్. ఇక మహిళలకు ఫ్రీ బస్ ఆగస్ట్ 15 నుంచి ఇంప్లిమెంట్ చేసేందుకు చర్యలు తీసుకుంటూనే ఉన్నారు. ఈ క్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలను, ఎంపీలను ప్రజల దగ్గరకు పంపడం వెనుక చంద్రబాబు స్కెచ్చే వేరంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు.ప్రతీ ఓటమి నుంచి..సంక్షోభం నుంచి చంద్రబాబు కొత్త పాఠం నేర్చుకుంటారని..ఆ తప్పు మళ్లీ రిపీట్ కాకుండా జాగ్రత్త పడుతారని..అదిప్పుడు ఆయన నిర్ణయాల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం స్కీమ్‌లు ఇస్తుంది. అంతా బానే చేస్తున్నామ్.. అలా అని ధీమాగా ఉంటే సరిపోదంటున్నారు చంద్రబాబు. చేసిన మంచిని..ఇచ్చిన పథకాలపై ప్రచారం చేసుకోకపోతే గుర్తించే వారే ఉండరని..అందుకే మనం చేసిన



మంచిని, చేసిన సహాయాన్ని ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేసి మరీ ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను ప్రజల్లోకి పంపిస్తున్నారు సీఎం చంద్రబాబు.ఆయనిలా నిర్ణయం తీసుకోవడానికి వైసీపీ, జగనే ఉదాహరణ అంటున్నారు. బటన్ నొక్కేశామ్..ప్రజలకు డబ్బులిచ్చామ్..ప్రజలు తమకే ఓటేస్తారనుకున్న వైసీపీకి..తీరా రిజల్ట్ వచ్చాక దిమ్మతిరిగే షాక్ తగిలింది. అలా గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణం కూడా క్యాడర్ లీడర్లకు కనెక్షన్ లేకపోవడంతో..ప్రజలతో ఎమ్మెల్యేల బాండింగ్ తగ్గడం ఓ కారణమన్న చర్చ ఉంది. ఇదే తప్పు తను చేయకూడదనుకుంటున్నారట చంద్రబాబు. అందుకే ఇప్పటి నుంచే ఎక్కడా మిస్టేక్స్ జరగకుండా కేర్ తీసుకుంటూ..చేతుల్లో ఉండి చేయగలిగిందంతా చేస్తూనే..ఎక్కడైనా పొరపాట్లు జరిగితే వెంటనే సెట్‌రైట్ చేసుకుంటున్నారట.చంద్రబాబు సీఎంగా ఇది నాలుగో టర్మ్. నెక్స్ట్ 5.వాకు కూడా ఇప్పటినుంచే గ్రౌండ్‌ను ఇంకా పటిష్టం చేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇక నుంచి నిత్యం ప్రజల్లో ఉండేలా ఎమ్మెల్యేలకు బిగ్ టాస్క్ ఇస్తున్నారట. ఉంటే నియోజకవర్గాల్లోనే ఉండి ప్రజలతో మమేకం కాండి. లేకపోతే వచ్చే ఎన్నికల్లో సీట్ కట్.. ఆల్టర్ నేట్‌గా ఇప్పటి నుంచే మరో అభ్యర్థిని కూడా సిద్ధం చేసి పెట్టుకుంటానని చెప్తున్నారట చంద్రబాబు. మీరు ఓడిపోయి ఇంటికే పరిమితం కావొద్దు..పార్టీకి డ్యామేజ్ చేయొద్దు..అధికారం కోసం కాదు..రాష్ట్ర కోసం..ప్రజల కోసమే నా తపన అని పదేపదే చెప్పుకుంటూ వస్తున్నారట.ఎమ్మెల్యేల విషయంలోనే కాదు ఇద్దరు, ముగ్గురు మంత్రుల పనితీరుపై కూడా చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసిన పరిస్థితి ఉంది. ఏ నియోజకవర్గంలో ఏ నేత పనితీరు ఎలా ఉందని తెలుసుకుంటూ..ఓవరాక్షన్ చేస్తూ ప్రజల దృష్టిలో బ్యాడ్ అవుతూ..పార్టీకి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న లీడర్లకు అయితే..ఎప్పటికప్పుడు ఈ ఏడాదిలో చంద్రబాబు పనితీరు..నిర్ణయాలలో దూకుడు స్పష్టంగా కనిపిస్తోంది. ఏ డెసిషన్ అయినా ఇమిడియేట్‌గా తీసుకోవడం ..ఏ చిన్న ఇష్యూపై అయినా వెంటనే రియాక్ట్ అవడం..అపోజిషన్ ప్రతి చర్యను ప్రభుత్వానికి అనుకూలంగా మార్చుకోవడం వంటి చర్యలు..కొత్త చంద్రబాబును పరిచయం చేస్తున్నాయంటున్నారు. గతంలో అయితే ఇవేమి పట్టించుకోకుండా..ప్రభుత్వం, పాలన మీదే దృష్టి పెట్టేవారని..ఇప్పుడు సార్ మారిపోయారంటున్నారు

# పుచ్చకాయ తిన్న వెంటనే ఈ పదార్థాలు తింటే అంతే సంగతులు.. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!



వేసవి వచ్చిందంటే చాలు... దాహార్తిని తీర్చే చల్లని పుచ్చకాయ గుర్తొస్తుంది. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి పుచ్చకాయ ఒక అద్భుతమైన వరం. రుచికరంగా ఉండటమే కాదు, ఈ పండులో నీటి శాతం దాదాపు 92% వరకు ఉంటుంది. విటమిన్లు ం, అ, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు ఇది మంచి వనరు. గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి, కంటి చూపుకు కూడా పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. అయితే, ఇంత ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతిని, కడుపు సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమయ్యే పండు. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే ఇతర పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ తిన్న వెంటనే ఏమేమి తినకూడదంటే: నీళ్లు తాగడం: పుచ్చకాయలో ఇప్పటికే నీటి శాతం చాలా ఎక్కువ. దీన్ని తిన్న వెంటనే మళ్ళీ నీళు తాగడం వల్ల కడుపులో నీటి నిల్వ మరింత పెరిగి, జీర్ణ ఎంజైమ్స్ పలుచబడిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల వరకు నీళ్లు తాగడం మానుకోవాలి. పాల ఉత్పత్తులు: పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పాల పదార్థాలు, పుచ్చకాయ కలిసినప్పుడు కడుపులో రసాయన ప్రతిస్పందన జరిగి, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా లూజ్ మోషన్స్ వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట లేదా రెండు గంటల వ్యవధి ఇచ్చి పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎవనిటవట రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు"పోటీన్ అధికంగా ఉండే ఆహారాలు: పప్పులు, మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పుచ్చకాయ త్వరగా జీర్ణమై, కడుపులో నుంచి ముందుకు కదలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నెమ్మదిగా జీర్ణమయ్యే ప్రోటీన్ ఫుడ్స్ తీసుకుంటే, పుచ్చకాయ జీర్ణ క్రియకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది కడుపులో అజీర్ణం, పులియడం), గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. జిడ్డుగా ఉండే ఆహారాలు: వేపుళ్ళు, ఫ్రైడ్ ఫుడ్స్, మిఠాయిలు వంటి జిడ్డుగా ఉండే లేదా కొవ్వు అధికంగా ఉండే పదార్థాలు కూడా పుచ్చకాయ తిన్న వెంటనే తీసుకోకూడదు. కొవ్వు పదార్థాలు చాలా నెమ్మదిగా జీర్ణమవుతాయి. పుచ్చకాయ త్వరగా జీర్ణమయ్యే ప్రయత్నంలో ఉండగా, ఈ కొవ్వు పదార్థాలు జీర్ణ వ్యవస్థను మరింత నెమ్మదిస్తాయి. దీనివల్ల కడుపులో భారంగా అనిపించడం, అజీర్ణం, అసౌకర్యం వంటివి కలుగుతాయి. ఇతర పండ్లు: చాలామంది పండ్లను కలిపి తినడం చేస్తుంటారు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ విడిగా తీసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పుల్లగా ఉండే పండ్లు లేదా త్వరగా జీర్ణమయ్యే ఇతర పండ్లతో కలిపి వెంటనే తినకూడదు. వివిధ పండ్లు వేర్వేరు సమయాల్లో, వేర్వేరు రేట్లలో జీర్ణమవుతాయి. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమవుతుంది. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో పులియబెట్టే ప్రక్రియ జరిగి, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు రావొచ్చు. పండ్లు తినేటప్పుడు ఒకే రకం పండు తినడం లేదా పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట వ్యవధి ఇవ్వడం ఉత్తమం. ఎంతో ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు. పుచ్చకాయలోని పూర్తి ప్రయోజనా లను పొందాలంటే, అది తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల నుంచి ఒక గంట వరకు ఏమీ తినకుండా ఉండటం మంచిది. ఈ చిన్న జాగ్రత్త పాటించడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది, పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. పుచ్చకాయను ఆస్వాదిస్తూనే, ఈ జాగ్ర త్తలు పాటించి ఆరోగ్యంగా ఉండండి!

# నల్ల శనగల ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! ః

మన శరీర ఆరోగ్యానికి దోహదం చేసే ఆహారాలలో నల్ల శనగలు ఒకటి . నానబెట్టిన నల్లశనగలు ఒక వంద గ్రాములు కనుక మీరు తిన్నట్లయితే శక్తి పెరిగి జీర్ణవ్యవస్థ మెరుగుపడి కండరాలు బలంగా మారుతాయి. ఆ రోజంతా మంచి ఎనర్జీతో ఉత్సాహంగా ఉంటారు . అంతేకాదు మీ శరీరానికి కావలసిన అన్ని రకాల ప్రోటీన్లు ఈ నల్ల శనగలలో పుష్కలంగా ఉండటం వలన అలసట రాదు. నల్ల శనగలతో ఆరోగ్యం అధిక బరువుతో, చెడు



కొలెస్ట్రాల్ కలిగి ఇబ్బంది పడుతున్న వారికి సన్న బడటానికి, అధిక బరువుతో పాటు కొలెస్ట్రాల్ తగ్గడానికి నానబెట్టిన నల్ల శనగలు బాగా దోహదపడతాయి. మలబద్ధక నివారణకు మంచి ఉపయోగం ఉంటుంది. నల్ల శనగలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. రోజు ఒక అరకప్పు నానబెట్టిన నల్ల శనగలు ఒక వారం రోజుల పాటు క్రమం తప్పకుండా తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం, బ్లడ్ షుగర్ కు నల్ల శనగలు నల్ల శనగలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మిటమిన్ బీ 6, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండి మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటం కోసం నల్ల శనగలు ఉపయోగపడుతున్నాయి. బ్లడ షుగర్ ని నియంత్రించేందుకు నల్ల శనగలు అత్యద్భుతంగా పనిచేసే మంచి ఆహారంగా చెప్పుకోవచ్చు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.. ముఖ్యంగా మల బద్ధకంతో బాధపడేవారికి మంచి ఫలితాలు ఉంటాయి.. నల్ల శనగలతో ఈ లాభాలు కూడా నల్ల శనగలతో గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల బలహీనత ఉన్న వారికి దివ్య ఔషధంగా ఇది ఉపయోగపడుతుంది. ఎన్నో మానసిక సమస్యలకు, నరాల బలహీనత, నరాల సమస్యలకు నల్ల శనగలు ఉపయుక్తం. నానబెట్టిన నల్ల శనగలు తింటే మంచి రిజల్ట్ వస్తుందని చెప్తున్నారు. ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్థాన్ కు బిగ్ షాక్.. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు" 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు శక్తికి నల్ల శనగలు శనగలు కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మంచి పోషకాలను కలిగి ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శనగలు చర్మ ఆరోగ్యానికే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. శనగలు శరీరానికి తగినంత శక్తిని ఇవ్వటానికి సహాయపడతాయి.

# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్‌ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్ధక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు! పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది. అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!


ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా



మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది. . ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు. బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

## ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?

ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.




# పులిని వేటాడే బెబ్బులి



## అదిరిపోయేలా హరిహరవీరమల్లు ట్రైలర్




పవన్ ఫాన్స్‌కు పండగే పండగ. హరిహర వీరమల్లు థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. దాదాపు మూడు నిమిషాల నిడివితో వచ్చిన ఈ ట్రైలర్ పవన్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ పట్టేలా.. విజువల్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. మేకర్స్ ముందు నుంచి చెబుతున్నట్టుగా.. అద్భుతమైన విజువల్స్‌తో హరిహర వీరమల్లు ట్రైలర్ అదిరి పోయింది. మూడే మూడు డైలాగ్స్‌తో సినిమా కథను చెప్పేశారు. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం, ఈ దేశ శ్రమ బాద్‌షా పాదాల కింద నలిగిపోతున్న సమయం, ఒక వీరుడు కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం.. అంటూ మొఘలులను ఎదురించిన వీరుని కథే హరిహర వీరమల్లు కథ అని చెప్పేశారు. కోహినూర్ డైమండ్ అంటూ పవన్‌కి ఇచ్చిన ఎలివేషన్ పీక్స్ అనే చెప్పాలి. పవర్ స్టార్ చెప్పిన డైలాగ్స్ బాగున్నాయి. పులిని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ.. పవన్ చెప్పిన డైలాగ్ విజిల్స్ వేసేలా ఉంది. అలాగే.. మన దేశ ప్రధాని మోదీ పవన్ గురించి చెప్పిన 'యే పవన్ నహీ ఆంధీ హై' డైలాగ్‌ను ట్రైలర్‌లో హైలెట్ చేశారు. విలన్ బాబీ డియోల్ చేత.. ఆంధీ వచ్చేసింది అంటూ ఎలివేషన్ ఇచ్చారు. ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్‌ను పవర్ ఫుల్‌గా చూపించారు. ఇక పవన్ లుక్, యాక్షన్, విజువల్ పరంగా ట్రైలర్ అదరహో అనేలా ఉంది. కాకపోతే.. కొన్ని ఫ్రేమ్స్‌లో సీజీ వర్క్ పై ఇంకాస్త దృష్టి పెట్టాల్సింది. కానీ పీరియాడికల్ సెటప్ మాత్రం అదిరిపోయింది. నిర్మాత ఏఎం.రత్నం పెట్టిన బ్జడెట్ ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తోంది. హీరోయిన్ నిధి అగర్వాల్‌కు మంచి పాత్ర పడినట్టుగా ఉంది. ఆస్కార్ విన్నర్ ఎంఎం. కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. మొత్తంగా.. పవన్ ఫ్యాన్స్‌ను మెప్పించేలా ఉంది ఈ ట్రైలర్. ఇక్కడితో సినిమా పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. వీరమల్లు విధ్వంసం ఎలా ఉంటుందో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు అభిమానులు. మరి హరిహర వీరమల్లు ఎలా ఉంటుందో తెలియాలంటే.. జులై 24 వరకు వెయిట్ చేయాల్సిందే


# హక్కుల కోసం పోరాడే తల్లి పాత్రే..మైసా




ప్రస్తుతం ఇండస్ట్రీలో వరుస హిట్లతో దూసుకెళ్తున్న స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న 'యానిమల్', 'పుష్ప 2', 'ఛావా' ఇలా బ్లాక్ బస్టర్ హిట్లతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇక ఆమె తాజాగా నటించబోతున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మైసా. ఈ ప్రాజెక్టు నుంచి రష్మిక ఫస్ట్ లుక్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో విపరీతమైన హైప్ క్రియేట్ అవుతుంది. ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా రక్తంతో ముఖం, చేతిలో ఆయుధం, ముక్కుపుడకతో ఆమె లుక్ చూసి అంతా షాక్ అయ్యారు. 'ధైర్యం ఆమె బలం..ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి..' అంటూ ఇచ్చిన హైప్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇక..'మైసా' అనే టైటిల్ అనౌన్స్ చేయగానే అందరిలోనూ ఓ ఆసక్తి నెలకొంది. అసలు మైసా అంటే ఏంటనే ప్రశ్నలు మొదలు అయ్యాయి. రష్మిక లుక్‌కు ఈ పేరుకు సంబంధం ఏంటి? అంటూ సోషల్ మీడియాలో పెద్ద చర్చే సాగింది. అయితే 'మైసా' అనే పదం వివిధ భాషల మూలాల నుంచి తీసుకున్నారు. స్వీడిష్, అరబిక్, జపనీస్, జార్జియన్ భాషల్లో 'మైసా' అనే పదానికి 'తల్లి' అని అర్థం. స్వేచ్ఛా భావాలతో, సహజ నాయకత్వంలో ముందుకు సాగిన ఓ సాహసవంతురాలి పాత్రకు ఇది సరైన టైటిల్ అని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో రష్మిక వారియర్ మదర్ కనిపించనున్నారు. గోండు తెగల పటిష్ఠమైన సామాజిక నేపథ్యం ఆధారంగా ఈ కథ సాగనుంది. ఈ తెగల హక్కుల కోసం పోరాడే ఓ తల్లిగా, నాయకురాలిగా రష్మిక పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని సమాచారం. ఆమె పాత్రలో ఉన్న తీవ్రత, ఎమోషన్‌ను ఫస్ట్ లుక్ స్పష్టంగా అర్థమవుతుంది.

# రామాయణం ఎప్పటికీ ఆదరణీయు కావ్యం

## బాలీవుడ్ రామాయణ గ్లింప్స్ విడుదల



యుగాలు మారినా.. తరాలు మారినా.. విన్న ప్రతిసారీ భక్తిభావంతో ఓలలాడించే కావ్యం రామాయణం. ఇప్పుడీ కథను బాలీవుడ్ 'రామాయణ' సినిమాగా మన ముందుకు తెస్తోంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి రావణుడిగా యశ్ నటించిన 'రామాయణ' గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేసింది. 'ముల్లోకాలను త్రిమూర్తులు పరిపాలిస్తున్నారు. బ్రహ్మ.. సృష్టించే దేవుడు; విష్ణువు.. రక్షించే దేవుడు; శివుడు.. అంతం చేయగలిగే దేవుడు. కానీ, వారు సృష్టించిన మూడు లోకాలపై ఆధిపత్యం కోసం ఎదురు తిరిగినప్పుడు అన్ని యుద్ధాలను అంతం చేసే యుద్ధం ప్రారంభమైంది. 5వేల సంవత్సరాల నుంచి 2500 కోట్ల మంది ప్రజలు ఆరాధించేది. ఇది ఒక అమరమైన ఇతిహాసగాథ.. రామాయణం మన వాస్తవం.. మన చరిత్ర' అంటూ గ్లింప్స్‌ను పంచుకుంది. ఇక ఇందులో లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ దేఓల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్ పై ఎన్నో రామాయణ కథలు సినిమాలుగా వచ్చి సూపర్ హిట్ గా నిలిచాయి. ఇంకా మరెన్నో సినిమాలు వస్తూనే ఉంటయి. అందుకే రామాయణం ఎపిక్. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా బాలీవుడ్ లో రామాయణ ఇతిహాసంలో 'రామాయణ' అనే సినిమా వస్తుంది. ఇక ఈ కథలో కీలకమైన రావణాసురిడి పాత్రలో కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్నాడు. ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా స్టార్ట్ అయిన ఈ సినిమా షూటింగ్ చకచక జరుగుతోంది. కానీ ఈ సినిమాకు సంబంధించి కనీసం ఒక పోస్టర్ ను కూడా రిలీజ్ చేయలేదు మేకర్స్. రణబీర్ రాముడు పాత్రలో నటిస్తుండడంతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇన్ని రోజులు ఈ సినిమా ఎలా ఉంటుందా అని ఎదుచూసిన మేకర్స్ చిన్న పాటి గ్లిమ్స్ తో వీడియో రిలీజ్ చేసారు. ఎవరెవరు ఏ ఏ పాత్రలు పోషిస్తున్నారో తెలియాజేస్తూ చివరిలో యష్ ను లుక్ ను చూపిస్తూ ఎండ్ లో రాముడుగా రణబీర్ ఎంట్రీ ఫ్రెమ్ ఓ రేంజ్ లో ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే రామయణ ఇంట్రడక్షన్ ఊహించిన దానికి మించి ఉండబోతుందని తెలుస్తోంది. ఏ ఆర్ రెహమాన్ మ్యూజిక్ టాప్ క్లాస్ ఉంది. భారీ బ్జడెట్ పై తెరకెక్కుతున్న ' రామాయణ' ఫస్ట్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళి కానుకగా రిలీజ్ కానుంది. సెకాండ్ పార్ట్ ను 2027 దీపావళికానుకగా రిలీజ్ చేస్తామని తెలిపారు.


# ధనుష్ అత్యుత్తమ నటుల్లో ఒకరు

## 'తేరే ఇష్క్ మే' గురించి కృతి సనన్




కోలీవుడ్ హీరో ధనుష్ తన నటనతో ఇప్పటికే తమిళ ప్రేక్షకుల మనసులు గెలుచుకోగా.. అతని టాలెంట్ అక్కడే ఆగలేదు.. బాలీవుడ్, హాలీవుడ్ సినిమాల్లోనూ చక్కటి నటనతో తిరుగులేని మార్కెట్ సంపాదించు కున్నారు. ఇప్పుడు ఆయన నటిస్తున్న తాజా హిందీ చిత్రం 'తేరే ఇష్క్ మే'. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా, 'రాంజనా', 'అత్రంగి రే' తర్వాత ధనుష్ ఆనంద్ కలయికలో వచ్చిన మూడో సినిమా ఇది. తాజా అప్డేట్ ప్రకారం ఈ సినిమా షూటింగ్ పూర్తి అయిందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా కృతి సనన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగ పోస్ట్ షేర్ చేస్తూ ధనుష్‌పై ప్రశంసల జల్లు కురిపించింది. నేను ఇప్పటి వరకు కలిసి పనిచేసిన అత్యుత్తమ నటుల్లో ధనుష్ ఒకరు. అతనితో పని చేయడం సంతోషంగా ఉంది. ఈ జర్నీ ఎంతో స్పెషల్‌గా మిగిలిపోతుంది' అని పేర్కొంది. అలాగే, దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ గురించి కూడా ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది.. 'ఈ సినిమాకు నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు సర్.

# విశ్వంభర గ్రాఫిక్స్ హాలీవుడ్‌కు అప్పగింత



తెలుగు ఫిల్మ్ ఇండస్టీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో 'విశ్వంభర' ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా గ్రాఫిక్స్‌కి సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమా గ్రాఫిక్స్ పనులను హాలీవుడ్‌కి చెందిన వీఎఫ్ఎక్స్ స్టూడియోకి అప్పగించినట్లు తెలుస్తుంది. ఈ హాలీవుడ్ స్టూడియో విశ్వంభర సినిమాకు సాలిడ్ అవుట్ పుట్‌ని అందించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పనులు కంప్లీట్ అయిన అనంతరం సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది.

# వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష

సిద్దిపేట జూలై 5, ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్షా నిర్వహించారు, ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణజిల్లాలో ఇప్పటి వరకు 12339 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2025-26సంవత్సరానికి గాను 6500ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఇప్పటివరకు 3400 ఎకరాలు 847 మంది రైతులను గుర్తించడం జరిగిందన్నారు. 258 రైతుల నుండి 1901 ఎకరాల డిడి కలెక్షన్, ని 61 రైతుల నుండి 350 ఎకరాల మొక్కలు పెట్టామని అన్నారు.. జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట 1850 టన్నుల గెలలు కటింగ్ చేసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట లో ఉన్న ఫ్యాక్టరీ పంపినట్లు తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఫార్మసీ రిజిస్ట్రీ పూర్తి చేసి జిల్లా రైతులకు కేంద్రం అందించే అన్ని సౌలభ్యాలు అందేలా పని చెయ్యాలని ఆదేశించారు.జిల్లాలో పర్టీలైజర్ దుకాణాల పర్యవేక్షణ సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 6500 ఎకరాల లక్షాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను మరియు ఆయా పంటలను క్షేత్ర స్థాయులో విక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు.ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. ప్రోగ్రేస్ తక్కువ ఉన్న క్లస్టర్ లలో ఈ సీజన్ పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలి.ఆయిల్ ఫైడ్ అధికారులు ఇదివరకు వేసిన రైతులను ఒక ప్రణాళిక ప్రకారం తరచు కలిసి వారి యొక్క అనుభవాలను, సమస్యలు, ఇతరత్రా విషయాల గూర్చి చర్చించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ప్రేడ్ కార్పొరేషన్ అధికారులు రైతు వేదిక మరియు డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి రైతులు ప్రోత్సహించాలని కలెక్షన్ సెంటర్ సైతం ప్రోగ్రెస్ ఉండేలా చూసుకోవాలని అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆయిల్ ఫ్రైడ్ జాయింట్ డైరెక్టర్ సునీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ కు ఒక్కసారిగా అస్వస్థత..తప్పిన ప్రమాదం

కరీంనగర్ జూలై 5, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డిపో కు చెందిన అర్ టి సి బస్సులో పెను ప్రమాదం తప్పింది.జమ్మికుంట నుండి హుజూరాబాద్ కు ఇరవై ఐదు మంది ప్రయాణికులతో వస్తున్న బస్సు డ్రైవర్ ఐలయ్య ఒక్కసారిగా అస్వస్థత కు గురి కావడం తో హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రి ముందు బస్సును ఆపి కండక్టర్ కు విషయాన్ని తెలియజేశాడు. దీంతో బస్సు కండక్టర్ తో పాటు ప్రయాణికులు బస్సు డ్రైవర్ ను హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించిన వైద్యులు డ్రైవర్ కు షుగర్ లెవెల్స్ తగ్గాయని ధృవీకరించారు. ఏది ఏమైనా బస్సులో ఉన్న ప్రయాణికుల తో పాటు డ్రైవర్ సురక్షితం గా ఉండడం తో అందరూ ఊపిరి పీల్చుకున్నరు..

## వంతెనను నిర్మించుకున్న గ్రామస్తులు

ములుగు.జూలై 5, ఏళ్ల తరబడి ఉన్న సమస్యను ప్రభుత్వాలు,ప్రజాప్రతినిధులు అధికారులు ఎవరు పట్టించుకోలేదు..అయితే ఏంటి..మా సమస్యను మేమే పరిష్కరించుకుంటాం.. అంటూ గిరిజనులు ఏకమై తమ ఐక్యతను చాటారు.ప్రభుత్వాలు పరిష్కరించనీ సమస్యను పరిష్కరించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని అలుబాక పంచాయతీ పరిధిలోని ముత్తారం గ్రామ గిరిజనులు తమ సొంత ఖర్చులతో ఒంటె రూ వాగు పై కల్వర్టును నిర్మించుకున్నారు.గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడం ,వాగుల పై వంతెనలు లేక పోవడం తో వర్షాకాలం లో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీంతో గ్రామ పెద్దలు నిర్ణయించుకొని కుటుంబానికి 4 వేల చొప్పున చందాలు వేసుకొని కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టారు.తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం ,కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పీ. ఓ,ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లిన తమ సమస్యను పట్టించుకోలేదని ,దీంతో తమ గ్రామస్తులు తల ఇంత వేసుకొని కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి చేశామని తెలిపారు.

## మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం..

**20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పై మళ్లీ కలిసిన థాక్రే సోదరులు**

ముంబై జూలై 5 జూలై 5,మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు (ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే) మళ్లీ కలిశారు దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు.త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు.వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు.

# లయన్స్ క్లబ్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో హంగర్ ఫీడింగ్

**అన్నదానంలో నిరంతర సేవకులు జిల్**

**ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన. వేణు గోపాల్**




శ్రీకాకుళం(విజయ సారథి):లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో హంగర్ ఫీడింగ్ కార్యక్రమం జరగటం స్ఫూర్తిదాయకమని , లయన్స్ సేవా కార్యక్రమంలో హాంగర్ ఫీడింగ్ (ఆకలి తీర్చటం) ముఖ్యమైన స్థంబాలలో ప్రధానమైన స్తంభమని, ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంక్యాన. వేణు గోపాల్ అన్నారు. స్థానిక గొంటి వీధిలోగల నైట్ షెల్టర్ లో నిరాశ్రయులకు, డే అండ్ నైట్ కూడలి, పాత బస్ స్టాండ్ ఆవరణలో అన్న వితరణ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు డా.పైడి.సింధూర చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా చైర్మన్ పొన్నాడ. రవి కుమార్ జన్మదినం సందర్భంగా జిల్ ఫౌండేషన్ జాడ. సాయి అందించిన సహకారంతో ఈ రోజు నగరంలో అభాగ్యులకు ఆహారాన్ని కొంక్యాన. వేణు గోపాల్, పొన్నాడ. రవి. కుమార్, జాడ. సాయి చేతులమీదుగా అందించామని తెలిపారు. కొంక్యాన. వేణు, పొన్నాడ. రవి మాట్లాడుతూ అన్నదానం మహోత్తరమని, ఆకలితో బాధపడేవాళ్ళకు అండగా నిలుస్తామని, లయన్స్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను నిత్యం కొనసాగిస్తున్నామన్నారు. నైట్ షెల్టర్ బాధ్యతలు చేపడుతున్న చేయూత వేమున్నాం అధ్యక్షురాలు వైశ్యరాజు.వెంకటలక్ష్మి అన్నీ తానై వీరిబాధ్యతను తీసుకోవటం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ కార్యదర్శి టెక్కం. రామ్ గోపాల్, ఉపాధ్యక్షులు ఉర్లం. శివతేజ పట్నాయక్, పొన్నాడ. రవి కుమార్ కుటుంబ సభ్యులు, పొడుగు. చరణ్, నిరాశ్రయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అధిష్టానం అదేశాల మేరకే నాయకులు, కార్యకర్తలు పని చేయాలి

**పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు**

**ఎంపీ బస్తిపాటి నాగరాజు**

కర్నూలు(విజయ సారథి):పార్టీ అధిష్టానం అదేశాల మేరకే నాయకులు, అధికారులు పని చేయాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు.కర్నూలు జిల్లా ఆస్పరిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డిల తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ఆలూరు టిడిపి లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, ఎక్కడా వర్గ విభేదాలు లేకున్నా పార్టీ తలపెట్టె ప్రతి కార్యక్రమంలో అందరిని సమన్వయం చేయడానికి తనతో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు లను నియోజకవర్గ ప్రోగ్రాం కమిటీ కో ఆర్డినేటర్లుగా నియమించిందన్నారు. నియోజకవర్గం లో ఎలాంటి సమస్యలు ఉన్నా కమిటీ దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యకర్తలకు న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనేనని, అందుకు నిదర్శనం సాధారణ ఎంపీటీసీ గా ఉన్న తనని ఎంపీగా చేయడమేనన్నారు.పార్టీకి వ్యతిరేకంగా పని చేసే వారి పై క్రమ శిక్షణ చర్యలు తప్పవని ఎంపీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మండల టిడిపి అధ్యక్షుడు పరమ రెడ్డి , మాజీ జెడ్పిటీసీ మురళి రెడ్డి మరియు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం.

**పీ4 తొలి సమావేశంలో రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్.**

**పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు పక్కా ప్రణాళికలు.**

**మార్గదర్శి - బంగారు కుటుంబాల ఎంపిక వేగవంతం**

**2029 నాటికి 100% అర్హులందరికీ ఇళ్ళులు**

కర్నూలు(విజయ సారథి):పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి స్వర్ణాంధ్ర-పీ4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్, పార్టనర్షిప్) తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.స్వర్ణాంధ్ర విజన్ -2047 కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని, మార్గదర్శి - బంగారు కుటుంబాల ఎంపిక అర్హతలు పక్కాగా పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 2029 నాటికి నియోజకవర్గంలో 100% అర్హులందరికీ ఇళ్ళులు తప్పనిసరిగా ఉండాలని, అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల స్థితిగతులను పరిశీలించి, అవసరమైన ఆధునికీకరణ పనులను చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని, పాతబస్తీలో విచ్చలవిడిగా ఉన్న కరెంట్ తీగల సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రధాన రహదారుల వెంట గోడలను శుభ్రపరిచి పెయింటింగ్ వెయ్యాలని, మొక్కలు నాటడం మరింత వేగవంతం చేయాలన్నారు. పార్కింగ్, వెండింగ్ జోన్ల ఏర్పాటు, పున్నమి రెస్టారెంట్ వెనుక ఖాళీ స్థలంలో వెండింగ్ జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు రహదారులపై ఆక్రమణలు తొలగించాలని, టిడ్కో గృహాల అభివృద్ధికి శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వం రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. తొలి సమావేశంలో పీ4 అమలు, ప్రధాన సమస్యల పరిష్కారం, అనేక అంశాలపై చర్చించామని వెల్లడించారు. భవిష్యత్తులో పేదరికం లేని సమాజాన్ని నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా తాను ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పీ4 ద్వారా సంక్షేమ పథకాల కోత ఉండదని, ఇది సంక్షేమానికి అదనమని సీఎం స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలకు సరైన సమయంలో సహకారం, నిరంతర గైడెన్స్ ఇవ్వడం వంటివి మార్గదర్శులు బాధ్యత తీసుకుంటారన్నారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, సిఎంఎం భాస్కర్ రెడ్డి, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.





# పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి : డీసీ జగన్




కాప్రా, జూలై 5 : ప్రతినిత్యం అపరిశుభ్ర వాతావరణంలో పనిచేసే పారిశుధ్య సిబ్బంది తమ ఆరోగ్యం విషయమై జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి జగన్ అన్నారు. శనివారం కాప్రా డివిజన్ సైనిక్‌పురిలోని వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ పారిశుధ్యవిభాగం అందజేసిన వ్యక్తిగత కిట్‌లను పారిశుధ్య సిబ్బందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. అన్నికాలాల్లో విధులను నిర్వహించే సందర్భంగా పారిశుధ్య సిబ్బంది పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అన్నివిధాలుగా ఉపయోగపడే విధంగా సబ్బులు, నూనె, శానిటైజర్, మాస్కులు, టోపీలు, గ్లౌజులు మొదలైన వస్తువులతో కూడిన వ్యక్తిగత రక్షణ పరికరాలతో కూడిన కిట్‌లను జీహెచ్ఎంసీ పారిశుధ్యసిబ్బందికి ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున వాటిని పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.సమయానుకూలంగా కిట్‌లోని రక్షణ వస్తువులను వాడుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజు, శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రులను బలోపేతం చేయాలి : తుమ్మల పద్మ



రామగిరి, జులై 05 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఏరియా హాస్పిటల్స్ ను ప్రభుత్వం బలోపేతం చేయాలని ఐద్వా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని పానగల్, మాన్యం చిలక, లైన్ వాడ ఆస్పత్రులను ఐద్వా ఆధ్వర్యంలో సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాన్యం చిలుక హాస్పిటల్‌కి నిత్యం 150 మంది ఓపీ పేషెంట్లు వస్తున్నా సొంత భవనం లేదన్నారు. గాలి, వెలుతురు లేకుండా మహిళలు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. ఒకరే డాక్టరు ఉండడం వల్ల అందరికీ చూడకుండా ఫార్మసిస్ట్ మందులను ఇచ్చి పంపిస్తున్నట్లు తెలిపారు.మూడు హాస్పిటల్స్ లో కూడా సిబ్బందికి మూడు నెలల నుడి వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. సిబ్బందికి ప్రతి నెల కూడా వేతనాలు అందించాలని, మందులు అందుబాటులో ఉంచాలని, మన్యం చిలుక ఆస్పత్రికి నూతన బిల్డింగ్ కేటాయించిన, నిధుల లేమితో భవనం అసంపూర్తిగానే ఉందన్నారు. నిధులు విడుదల చేసి అసంపూర్తిగా ఉన్న భవనాన్ని త్వరగా పూర్తి చేసి, అదనంగా మరో డాక్టర్‌ను కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, శృతి, శ్రావ్య పాల్గొన్నారు.

## మహంకాళి జాతరకు పజ్జన్నకు ఆహ్వానం



సికింద్రాబాద్, జులై 5 : చారిత్రాత్మక ఉజ్జయిని మహంకాళి బోనాల వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఏ ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ప్రభుత్వానికి సూచించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయాన్ని సందర్శించి, బోనాలు వేడుకల్లో భాగస్వామ్యం కావాలని ఆలయం కార్యనిర్వహణాధికారి మహేందర్ రెడ్డి, ప్రధాన అర్చకుల నేతృత్వంలోని బృందం మోండా మార్కెట్ టకార బస్తీలోని పద్మారావు గౌడ్ నివాసాన్ని శనివారం సందర్శించి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా పద్మారావు దంపతులను సత్కరించి ఆశీర్వాదం అందించారు. కార్యక్రమంలో కిషోర్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## వారం రోజుల్లో ఇందిరమ్మల ఇళ్ల లబ్దిదారులకు డబ్బులు వేయాలి

హుజూరాబాద్, హుజూరాబాద్ నియోజక వర్గం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులకు వారం పది రోజుల్లో అకౌంట్లలో డబ్బులు వేయకపోతే లబ్ది దారుల కుటుంబాలతో కలిసి ఆందోళన చేస్తానని హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు.కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజక వర్గం లో నలభై వేల మంది ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైతే వాటిలో కేవలం పదిహేను వందల మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు ఇచ్చారని, అందులో కొంత మంది లబ్ధిదారులకు గత ఇరవై సంవత్సరాల క్రితం సిమెంట్ బస్తాలు మూడు వేల రూపాయలు ప్రభుత్వం నుండి తీసుకున్నా రని వారి మంజూరు పత్రాలు రద్దయ్యాయని అధికారులు అంటున్నారని ఇందిరమ్మ ఇళ్లు వచ్చిందని పాత ఇల్లు తొలగించి అప్పులు చేసి ఇళ్లు కట్టుకునే సమయం లో అధికారులు ఈ విధం గా అనడం అన్యాయమని కౌశిక్ రెడ్డి అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు ఇచ్చిన వారికి డబ్బులు ఇవ్వకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అదే విధం గా దళిత బంధు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం లేదని ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని కౌశిక్ రెడ్డి అన్నారు.

# గూడెం కొట్టాల వాసులకు పట్టాలు ఇస్తాం..

**రాష్ట్ర మంత్రి టి.జి భరత్.:**
**జాయింట్ కలెక్టర్‌తో కలిసి గూడెం కొట్టాలను సందర్శించిన మంత్రి టి.జి భరత్**



కర్నూలు(విజయ సారథి):కర్నూలు నగరంలోని అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న గూడెం కొట్టాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ సందర్శించారు. గూడెం కొట్టాల ప్రజలతో మాట్లాడి పట్టాలు ఇచ్చే విషయంపై చర్చించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో ఇక్కడ పర్యటించిన సమయంలో గూడెం కొట్టాల ప్రజలకు నివాసం ఉంటున్న చోటే పట్టాలు కావాలని అడిగారన్నారు. వెంటనే స్పందించిన నారా లోకేష్ తమ ప్రభుత్వం ఏర్పడ్డాక వీరికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో వీరికి పట్టాలు ఇచ్చే విషయంపై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించినట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. మొత్తం 155 మందికి త్వరలోనే పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వీరు కోరుకుంటున్న పట్టాలను తమ ప్రభుత్వం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐదేళ్లలో ఇల్లులేని వారు ఉండకూడదనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా జే లక్ష్మీ నరసింహ యాదవ్

.కర్నూలు(విజయ సారథి):కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ ను అధిష్టానం నియమించినది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ



ప్రధాన కార్యదర్శి అంబటి రామకృష్ణ యాదవ్ స్థానంలో జే లక్ష్మీ నరసింహ యాదవ్ ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి నియమించడ మైనదని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. అనంతరం లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో కర్నూల్ జిల్లా ఇన్చార్జిగా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కాంగ్రెస్ సీనియర్ నాయకులను, కోఆర్డినేటర్లను కలుపుకొని వచ్చే వారంలో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని లక్ష్మీ నరసింహ గారు తెలియజేశారు.

# పోటీ పరీక్షల ప్రత్యేకము

## శ్రీకృష్ణదేవరాయలు

**డాక్టర్ రాయసం సురేంద్ర కుమార్ మాజీ డైరెక్టర్ ఏపీ బీసీ స్టడీ సర్కిల్**

శ్రీకృష్ణదేవరాయలు 1509 నుండి1529 వరకు కవి పండితుడై కవి పండిత పోషకుడై అపర భోజుడని పేరు సంపాదించుకున్నాడు అతడు పాలించిన కొద్ది కాలంలోనే అనేక విజయాలను సాధించి సామ్రాజ్య నిర్మాణము చేశాడు కవి అనేక సంస్కృతాంధ్ర కృతులను రచించారు అనేక కవి పండితుల ను ఆదరించి అజరామరమైన కీర్తిని పొందాడు అతడు కేవలము తెలుగు కోలమే కాక సంస్కృత కన్నడ తమిళ కొలను పోషించాడు వాళ్ళ కవిత్వాలను నిరంతరము విని సంతోషించిన రాసికుడు రాయలు సంస్కృతంలో అనేక కావ్య నాటకాలు రక్షించాడు తెలుగులో ఆముక్తమాల్యదా అనే అపూర్వమైన ప్రబంధాన్ని రచించాడు. రాయలు కళింగ దేశం మీదకి దండేత్తిపోతూ మార్గమధ్యంలో విజయవాడలో విడిది చేశాడు శ్రీకాకుళాంధ్ర విష్ణువును దర్శించాడు ఆ రాత్రి అతనికి కలలో ఆ దేవుడు కనిపించి నీవు సంస్కృతంలో మదాలస చరిత్ర కథాసార సంగ్రహము జ్ఞాన చింతామణి రసమంజరి మొదలైన కావ్య నాటకాలు రాశావు ఇప్పుడు తెలుగులో నాకు ప్రియమైన విధంగా కావ్య నిర్మాణం చేయమని కోరాడు. అలా ఆంధ్ర విష్ణువు ప్రోత్సాహంతో రాయలు ఆముక్తమాల్యత ప్రబంధాన్ని రచించాడు దీనికి విష్ణు చితియము అనే పేరు కూడా ఉంది ఈ కృత్తిని రాయలు ఆంధ్ర విష్ణు ఆదేశంతో రాసి తన ఇష్ట దైవము వెంకటేశ్వరుడికి అంకితం ఇచ్చాడు అంకితం నీ ఇష్ట దైవానికి ఇచ్చుకో అతడు నేను వేరు కాదు అని ఆంధ్ర విష్ణువే అతన్ని ఆదేశించాడు. చాలా కాలం వరకు అంత మాజీలను శ్రీకృష్ణదేవరాయలు కాక పెదన్నో మరొకవో రాశాడు అనే అభిప్రాయము లోకంలో వ్యాపించి ఉన్నింది దానికి కారణాలు ఒకటి శ్రీకృష్ణదేవరాయలు రాసు యుద్ధాలలో రాజ్యపాలనలో అహురాత్రులు అలసిపోయి ఉంటాడు రెండోది రాయలు మాతృభాష తెలుగు కాదు తూర్వా భాష అంటారు తెలుగు రాని వాడు తెలుగులో కావ్యం రాయడం సాధ్యం కాదని విమర్శకుల అభిప్రాయము అంతేకాక లోకంలో ఆముక్త మహల్యదను పెద్దను రాసి రాయల పేరు మీద పెట్టాడన్న చాటుపద్యము కృష్ణ రాయల పేరు ఇది నీవు రచించింది పెద్దనారియా విశేష వివేక దుర్యా అని వ్యాప్తిలో ఉంది అంతేకాక ఆముక్తమాల్ లేదా క్యూటికలో రాయల వంశవర్ణన పెద్దన మను చరిత్ర పీఠికలోని పద్యాలు ఉన్నాయి వీటన్నింటి చేత రాయలు ఆముక్తమాల్ ఎదవ రాయలేదని చాలామంది పండితులు కల్చేవారు కానీ ఆముక్తమాల్యదలోని శైలి పూర్తిగా పెద్దన్న శైలి కన్నా భిన్నమైంది స్వతంత్రమైనది ప్రత్యేకమైనది రాయలు తన వంశాన్ని తాను వర్ణించుకోవడం ఇష్టం లేక పెద్దన్న మన చరిత్ర పీఠికలోని పద్యాలని తీసుకొని ఉంటాడని విమర్శకుల అభిప్రాయము కాబట్టి ఆముక్తమాల్యద రాయల కృతమే అని ఆధునిక కాలంలో నిర్వివాదంగా నిర్ణయించబడింది . ఈ కావ్యం లో గోదాదేవి వృత్తాంతం తో పాటు ఆమె పెంపుడు తండ్రి విష్ణు చిత్తుడు అనే మరో ఆల్వారు విష్ణుభక్తుని కథ ఉంది ఇవే కాక విష్ణు పారమ్యాన్ని వైష్ణవ తత్వాన్ని బోధించే అనేక కథలు దీనిలో ఉన్నాయి కానీ గోదాదేవి రంగనాథుని వివాహమారే కథ దీనిలో ప్రధాన కథ దానికి ఉపగతులుగా భక్తుల కథలు ఉన్నాయి అందరూ రంగనాథుని భక్తులే ఈ ప్రపంచము వైష్ణవ భక్తి ప్రబోధకమైనది. రాయలసీలి నారికేల్ల పాకంలో ఉ



ంటుంది అంటారు సంస్కృత పదాలను ఎక్కువగా వాడాడు అతని భావ ప్రకటనలకు ఇష్టంగా సాగాయి కానీ ఒకసారి భావ సాక్షాత్కారం చేసుకుంటే ఆహ్వానం కలుగుతుంది రాయల భావాలను సాస్కత్కారము చేసుకోవాలంటే పాటకునికి పద జ్ఞానం ఉండాలి పద జ్ఞానంతో పాటు ఊహ శక్తి ఉండాలి నారికేలాన్ని ఎత్తయిన చెట్టు నుంచి దింపి పీచు తీసి గట్టి పెంకును పగలగొడితే చల్లని రసము తీయతీయని కొబ్బెర దొరుకుతుంది రాయల కవిత్వము అటువంటిదే రాయల కవిత్వము అక్కడక్కడ అతి ప్రసన్నంగా నడిచిన సందర్భాలు కూడా ఉన్నాయి ఒక్కొక్క పద్యాన్ని రాయలు అతి ప్రయత్నంతో నాగశీయులు చెక్కి రచించాడు అతనిది అనితర లభ్యమైన అసాధారణ శైలి రాయలు పరమ వైష్ణవుడు వైష్ణవ గాధలను తెలిసినవాడు అందుకే ఆ కథలను చక్కగా ఎన్నుకొని ఈ కావ్యము రాశాడు యమునాచార్యుల వృత్తాంతంలో రాయలు తన రాజనీతి వైశ్యాన్ని చాటాడు స్వయంగా పరిపాలనా అనుభవంతో రాజనీతిని వ్రాసిన మరో కవి తిక్కన రాయల చక్రవర్తి అయితే తిక్కన్న ఒక రాజు దగ్గర మంత్రిగా ఉన్నాడు.

# జూలై 10వ తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

**తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వామ్యం కావాలి**
**తొలిసారి ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ నిర్వహణకు శ్రీకారం**
**జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**



నంద్యాల(విజయ సారథి)జిల్లాలో ఈ నెల 10వ తేదీన జరిగే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో తల్లిదండ్రులు భాగస్వాములై విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన చర్చలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 1336 ప్రభుత్వ పాఠశాలలు, 619 ప్రైవేటు పాఠశాలలు మొత్తంగా 1959 పాఠశాలల్లో కూడా ఈ నెల 10న మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో ఉన్న 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కెజిబివిలో ఉన్న 27 జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూల్ లో ఉన్న 20 జూనియర్ కళాశాలలతో పాటు, గిరిజన, సాంఘిక, బిసి వసతి గృహాల జూనియర్ కళాశాలతో పాటు జిల్లాలో ఉన్న 66 ప్రైవేటు కళాశాలలో కూడా సమావేశాలు నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశాలలో తల్లిదండ్రులు ఖచ్చితంగా భావస్వామ్యులు కావాలని తద్వారా తమ పిల్లలను వారు ఏ స్థాయిలో చూడాలనుకుంటున్నారు ? అందుకు ఉపాధ్యాయులు వారిని ఏ విధంగా తీర్చిదిద్దాలనే విషయాలపై సూచనలు ఇవ్వాలన్నారు. అదే విధంగా పిల్లలందరికీ గత సంవత్సరంతో సాధించిన ఫలితాల ప్రోగ్రెస్ రిపోర్టు కార్డు, హెల్త్ కు సంబంధించిన రిపోర్టుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం ఎంత మేరకు జమ అయ్యిందనే వివరాలను ప్రోగ్రెస్ రిపోర్టులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. సమావేశంలో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులలో సమావేశమై వారి విద్యా పురోగతి గురించి వివరిస్తూ, క్రీడలు, పాఠశాల అభివృద్ధి పై తల్లిదండ్రులకు వివరించి అందుకు తగిన వీడియోలు ప్రదర్శించడంతో పాటు, ఆటల పోటీలు కూడా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అనంతరం గ్రీన్ పాస్పోర్ట్ కార్యక్రమంలో భాగంగా మొక్కల మీద ప్రేమతో లీప్ యాప్ లో నమోదు చేసుకున్న పిల్లలందరికీ మొక్కలు అందజేసి “ఏక్ పేడ్ మాకే నామ్” (తల్లి పేరు మీద మొక్క)ను నాటించడం జరుగుతుందన్నారు. సజావుగా ఈ కార్యక్రమ నిర్వహణ కోసం ప్రతి పాఠశాలకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించడం జరుగుతోందన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రుల నుండి స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొనేలా ఆహ్వానం అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందజేస్తున్న భోజన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులకు పాల్గొంటారన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు డా.సర్వేపల్లి రాధాకృష్ణ మిత్రా కిట్స్ ను పిల్లలందరికీ అందజేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలతో పాటు, అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలలో పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతోందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్దే నా ప్రాధాన్యత

**పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్**





కర్నూలు(విజయ సారథి):కర్నూలు మెడికల్ కాలేజీ ప్రాంగణంలో వైరల్ రీసెర్చ్ దయాగ్నొస్టిక్ ల్యాబ్ భూమి పూజ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్ పాల్గొన్నారు. భూమి పూజ సందర్భంగా కర్నూలు జనరల్ ఆస్పత్రి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నాం అని మంత్రి పేర్కొన్నారు.శనివారం ఉదయం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సముదాయంలో వైరాలజీ (వి.ఆర్.డి.ఎల్) లేబరేటరీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ అత్యంత ప్రాముఖ్యం గలవి. ఇక్కడ నుండి ఎంతోమంది ప్రముఖ డాక్టర్లు ప్రాముఖ్యత చెందారని తెలిపారు. ఈ ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరిచే చర్యలు తీసుకుంటున్నామని, కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు , వైద్య సదుపాయం కల్పించే చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగా వైరాలజీ ల్యాబ్ నిర్మాణానికి అనుమతులు తెప్పించుకున్నామని తెలిపారు. వైరాలజీ ల్యాబ్ అత్యంత సున్నితమైన వైద్య పరీక్షలు నిర్వహించే కేంద్రం.దానికి గాను భవనాన్ని ఆంధ్రప్రదేశ్ మెడికల్‌న్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా క్రొత్తగా





నిర్మించతలపెట్టి ప్రత్యేకమగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో నిర్మాణాన్ని చేపడుతున్నామని ఇది మూడు నెలలు లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి ఎప్పటికప్పుడు ఈ ఆసుపత్రి అవసరాలు తెలియజేస్తూ ఉన్నామని గత ప్రభుత్వం మొదలుపెట్టి నిధులు కేటాయించక ఆగిపోయిన ఓపి బ్లాక్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ మధ్యనే120 స్లైస్ సిటి స్కానింగ్ ప్రారంభించామని తెలిపారు. పి పి పి పద్ధతిలో సేవలందిస్తున్న స్కానింగ్ విభాగానికి నెలకు దాదాపు 30 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని ,ఆ కార్యక్రమాన్ని ఆపివేసి సొంతంగా స్కానింగ్ ఏర్పాటు చేసుకునే చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు.ఈ సందర్భంగా వి.ఆర్.డి.ఎల్ అధికారిని డాక్టర్ రేణుక మాట్లాడుతూ ఈ లేబరేటరీలో ఫ్లూ , డెంగ్యూ , మలేరియా, కోవిడ్ వంటి అన్ని ప్రమాదకర వ్యాధుల పరీక్షలు నిర్వహిస్తామని ఇందుకుగాను భవనం ప్రత్యేకంగా ఉండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ నిధులు 60లక్షల రూపాయలు వినియోగించి మూడు నెలల్లో పూర్తిచేసే చర్యలు చేపడుతున్నామని, ఈ పనులు జరగటానికి సహకరించిన మంత్రి, ప్రిన్సిపల్, జిజిహెచ్ సూపరిండెంట్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ భూమి పూజ కార్యక్రమానికి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, జి జి హెచ్ సూపర్ఇండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వైరాలజీ డిపార్ట్మెంట్ డాక్టర్ రేణుక మరియు సంబంధించిన డాక్టర్లు హాజరైనారు.





# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

అనంతపురం(విజయ సారథి):గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పిసిడపీఎన్డిటి యాక్ట్ (గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం) కి సంబంధించిన డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఆడపిల్ల కూడా పుట్టకముందే చనిపోకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన పది సూత్రాలలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, గంజాయి, డ్రగ్స్ నివారణ ఎంతో ముఖ్యమైనవని, లింగ నిర్ధారణ నేరమన్నారు. పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు, వైద్య ఆరోగ్యశాఖ, న్యాయశాఖ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, లింగ నిర్ధారణ గురించి సమాచారం అందించాలన్నారు. ఆడపిల్లలను రక్షిద్దాం, బాలికల అభివృద్ధికి తోడ్పడుదాం అనే పోస్టర్లను అన్ని పాఠశాలల్లో ప్రదర్శించాలని, కలెక్టరేట్ డిస్ ప్లే బోర్డులో వచ్చేలా చూడాలన్నారు. కర్ణాటకలోని బళ్లారిలో లింగ నిర్ధారణ చేస్తున్న స్కానింగ్ సెంటర్ల వివరాలు ఇవ్వాలని, డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని, ఇందుకు సంబంధించి ఇంటెలిజెంట్ వింగ్ నివేదిక అందించాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని, చట్టం అతిక్రమిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డా.దుర్గేష్, సిఐ భాష, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com